మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త



## విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

**-డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భాస్కర్‌రావు**

**వర్గల్, నవంబరు 22 (ప్రభాతవార్త):** విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే మంచి విజయాలను సాధిస్తారని ఎంజెపిటి బిసిడబ్ల్యు రెసిడెన్షియల్ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భాస్కర్‌రావు పేర్కొన్నారు. శుక్రవారం కళాశాలలో మెగా కాగ్నిజెంట్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 2020-24 మధ్య పాస్ అయిన విద్యా ర్థులు 150 మంది పాల్గొని తమ పేర్లను నమోదు చేసుకోగా ఈ డ్రైవ్ ద్వారా సుమారు 50 మంది విద్యార్థులు ప్రయోజనం పొందే అవకాశం ఉందని ప్రిన్సిపాల్ భాస్కర్‌రావు తెలిపారు. ఈ డ్రైవ్ ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు, ప్రత్యేకించి ప్రభుత్వ కళాశాలల అమ్మాయిలకు ప్రోత్సాహం అందించడమే లక్ష్యం అన్నారు. ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఎస్.రాధారాణి ఈ మొత్తం ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో రామానాయుడు, వైస్ ప్రిన్సిపాల్ గోవిందరావు, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## 75 ఏళ్ల భారత రాజ్యాంగ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

**-అదనపు కలెక్టర్ నగేష్‌కు డిబిఎఫ్ వినతి**

**మెదక్ మున్సిపాలిటీ, నవంబనే 22 ప్రభాతవార్త:** 75 ఏళ్ల భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని దళిత బహుజన ఫ్రంట్ విన్నవించింది. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్‌కు డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, జిల్లా కార్యదర్శి హన్మకొండ దయాసాగర్ లు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డీబీఎఫ్ నేతలు శంకర్, దయాసాగర్‌లు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 ఏళ్ళు అవుతున్నందున ఒక ఉత్సవంలా జరపాలన్నారు. కోట్లాది మంది అణగారిన వర్గాలకు బానిసత్వం, దోపిడి, పీడన, అవిద్య నుండి రాజ్యాంగం విముక్తి కల్పించిందన్నారు. భారత రాజ్యాంగంపై అవగహన పెంపొందించుకోవాలన్నారు. 75 ఏళ్ళ సందర్భంగా లోకసభ, రాజ్య సభ ఉభయ సభల సంయుక్త సమావేశాలు జరుగుతున్నందున రాష్ట్ర అసెంబ్లీ, శాసన మండలి సభల సంయుక్త సమావేశం నిర్వహించి రాజ్యాంగ స్ఫూర్తిపై చర్చించాలన్నారు. రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞ చేయాలన్నారు.



డిప్యూటి సిఎం భట్టి విక్రమార్కనును కలిసిన కాంగ్రెస్ నేతలు

## డిప్యూటీ సిఎం విక్రమార్కను కలిసిన నేతలు

**చిన్నకోడూరు, నవంబరు 22, ప్రభాతవార్త :** డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కను హైదారాబాద్‌లోని ఆయన స్వగృహంలో శుక్రవారం మర్యాపూర్వకంగా కలిసి పార్టీ కండువాతో జిల్లాకు చెందిన పార్టీ నాయకులు అజ్జుయాదవ్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అజ్జుయాదవ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేయడానికి తన వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు. పార్టీలోకష్టపడి పనిచేసే వారిని గుర్తించాలని డిప్యూటి సిఎంకు విన్నవించినట్లు తెలిపారు. ఆయన వెంట పార్టీ నాయకులు బందిగా రాకేష్‌కృష్ణన్, చిక్కుడు అనిల్‌కుమార్, గొల్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, చింతల్ రాజు యాదవ్ తదితరులు ఉన్నారు.

## స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఎంపి శెట్కార్



స్టాండింగ్ కమిటి సమావేశంలో ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్

**నారాయణఖేడ్ టౌన్, నవంబరు 22, ప్రభాతవార్త:** కేరళలో శుక్రవారం జరిగిన పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ సమావేశంలో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడు సురేష్‌కుమార్ శెట్కార్ పాల్గొన్నారు. ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు.

## జాతీయస్థాయి స్కూల్ గేమ్స్‌కి హెడ్ ఆఫ్ ది డెలిగేషన్‌గా భరత్‌రెడ్డి

**కోహెడ, నవంబరు 22, ప్రభాతవార్త :** చత్తీష్‌గడ్ రాష్ట్రంలో దుర్గి జిల్లా మహాసముద్‌లో జరగనున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ అండర్-14 బాలబాలికల టీంకు హెడ్ ఆఫ్ ది డెలిగేషన్‌గా మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీ ఫిజికల్ డైరెక్టర్ భరత్‌రెడ్డి వ్యవహారించనున్నారని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ తెలంగాణ సెక్రెటరీ రాంరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 25 నుంచి 29 వరకు జరిగే జాతీయస్థాయి పోటీలకు తెలంగాణ జట్టుకు హెడ్ ఆఫ్ ది డెలిగేషన్‌గా వ్యవహారిస్తారు. ఆయన ఎంపిక పట్ల జిల్లా విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఎస్‌జిఎఫ్ సెక్రెటరీ సౌందర్య,ప్రిన్సిపల్ నరసింహులు అభినందించారు.

## సినీ రంగంలో యువతకు అవకాశం కల్పించాలి



కొబ్బరికాయ కొట్టి చిత్రం షూటింగ్‌ను ప్రారంభిస్తున్న ఎన్‌సి.సంతోష్

**గజ్వేల్, నవంబరు 22 (ప్రభాతవార్త):** సినిమా రంగంలో గ్రామీణ ప్రాంత యువతీ యువకులకు అవకాశాలు కల్పించాలని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు నేతి చిన్న సంతోష్ పేర్కొన్నారు. శుక్రవారం ప్రజ్ఞాపూర్‌లోని శ్రీ పార్థివేశ్వర ఆలయంలో సొద్దు ప్రొడక్షన్ ఆధ్వర్యంలో ప్రేమ ఇతిహాస కథా చిత్రాన్ని నిర్మాత సిద్దుతో కలిసి ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు నేతి చిన్న సంతోష్‌గుప్త కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ చదువు, క్రీడలు, ఉపాధితో పాటు సినిమా రంగాలలో కూడా నేటి యువత తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ చిన్న చిన్న చిత్రాలను నిర్మిస్తున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో సైతం అనుభవం ఉన్న యువతీ, యువకులు సినిమా పరిశ్రమల్లో ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దర్శకులు నాగరాజు, నటీనటులు నజీమ్, నవ్యఅగర్వాల్, జగదీష్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ డివిజన్ మహాసభను విజయవంతం చేయాలి

**కొండపాక, నవంబరు 22, ప్రభాతవార్త :** ఈ నెల 24న గజ్వేల్‌లో జరిగే ఎలక్ట్రిసిటి ఎంప్లాయిస్ యూనియన్ డివిజన్ మహాసభను విజయవంతం చేయాలిని సంఘం అధ్యక్షుడు సింగిరెడ్డి చంద్రరెడ్డి కార్మికులకు సూచించారు. శుక్రవారం కొండపాక, కుకునూరుపల్లి సెక్షన్‌ల కమిటీ సమావేశంలో తిమ్మారెడ్డిపల్లి సబ్‌స్టేషన్‌లో రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యలను చర్చించి వాటి పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యుత్ శాఖ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అయన కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర అర్గనైజింగ్ సేక్రెటరీ గుంటిపల్లి సుధాకర్, డివిజన్ నాయకులు అరెపల్లి రమేష్ గౌడ్, రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సింగిరెడ్డి చంద్రారెడ్డి

## మనోధైర్యానికి, మానసికోల్లాసానికి క్రీడలు దోహదం

**సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరి**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** క్రీడలు మనోధైర్యాన్ని, మానసికోల్లాసాన్ని పెంపొందిస్తాయని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి అన్నారు. ప్రతి ఏటా డిసెంబరు 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించే క్రమంలో భాగంగా శుక్రవారం మహిళ శిశు దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాల మైదానంలో జిల్లాస్థాయి దివ్యాంగుల క్రీడా పోటీలను ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా దివ్యాంగులతో క్యారం, చెస్, షార్ట్‌పుట్ వేసి ప్రోత్సాహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపొందినవారు రాష్ట్ర క్రీడా పోటీల్లో పాల్గొని జిల్లాకు మంచి పేరు తేవాలన్నారు. జిల్లా సంక్షేమ అధికారి శారద తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో అధికారులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

### వాలీబాల్ అకాడమీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి

జిల్లా క్రీడా ప్రాంగణంలో వాలీబాల్ అకాడమీ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మనుచౌదరి జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారిని అదేశించారు. శుక్రవారం జిల్లా క్రీడా ప్రాంగణంలో వాలీబాద్ అకాడమీ ఏర్పాటుకు వసతులను పరిశీలించారు. జిల్లాలో 20 మంది బాలురు, 20 మంది బాలికలతో వాలీబాల్ స్పోర్ట్స్ అకాడమీ మంజూరు కాగా బాలికలకు, బాలురులకు వేర్వేరుగా హాస్టల్‌తో కూడిన భోజనం, వసతి ఏర్పాటుచేసి ప్రత్యేక కోచ్ ద్వారా శిక్షణ ఇప్పించడం జరుగుతుంది. ఈ సందర్భంగా కలెక్టర్ వసతులను పరిశీలించారు. క్రీడాకారులకు ఇబ్బందులు లేకుండా తగు ఏర్పాట్లుచేయాలని అధికారులను ఆదేశించారు.

### పిజి కాలేజీలో సౌకర్యాల ఏర్పాటుకు చర్యలు

జిల్లా కేంద్రంలోని ఉస్మానియా యూనివర్శిటీ పీజీ కాలేజీలో అవసరమైన సౌకర్యాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ మను చౌదరి తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలోని ఉస్మానియా యూనివర్శిటీ అనుబంధ పీజీ కాలేజీని సందర్శించారు. కాలేజీలోని ఎంసీఏ, ఎంసీజే గ్రూపుల కంప్యూటర్ ల్యాబ్‌లను పరిశీలించారు. లేడీస్, మెన్స్ హాస్టళ్లను పరిశీలించారు. ఆయన వెంట అధికారులు ఉన్నారు.



దివ్యాంగులతో కలిసి చెస్ ఆడుతున్న జిల్లా కలెక్టర్ మను చౌదరి

## హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్‌రెడ్డి**

**గజ్వేల్, నవంబరు 22 (ప్రభాతవార్త):** కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరకాలం పూర్తి చేసుకున్నా రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం గజ్వేల్ పట్టణంలోని కోల అభిరాం గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ఒకటి రెండు ప్రారంభించినా ఆరు గ్యారంటీలను అమలు చేయలేకపోయిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలన ఏవిధంగా ఉందో అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, జిల్లాలో ఇంతవరకు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించలేదన్నారు. రైతులు 25 శాతానికిపైగా ధాన్యం దళారులకు అమ్మేశారని, సన్న రకంకు రూ.500 బోనస్ ఇస్తామని మాట తప్పారన్నారు. ప్రధాని మోడిపై కెసిఆర్ అనుచిత వ్యాఖ్యలు చేస్తే ప్రజలు ఏ విధంగా బుద్ది చెప్పారో అలాగే రానున్న రోజుల్లో ప్రజలు రేవంత్‌రెడ్డికి చెబుతారని హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి స్థాయిని మరిచి మాట్లాడుతున్నారని, డిసెంబరు 1 నుండి 5 వరకు ప్రభుత్వ వైఫల్యాలపై ర్యాలీలు, నిరసనలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి గెలుపుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎరుపుల వెంకటరమణ, పూదారి నందనగౌడ్, యెల్లు రాంరెడ్డి, బిజెపి మెదక్ పార్లమెంట్ కో-కన్వీనర్ నలగామ శ్రీనివాస్, బిజెపి పట్టణ అధ్యక్షుడు మనోహర్‌యాదవ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కుడిక్యాల రాములు, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు శివకుమార్, జిల్లా కార్యదర్శి శశిధర్‌రెడ్డి, వివిధ మండలాల అధ్యక్షులు పంజాల అశోక్‌గౌడ్, రాంరెడ్డి, బాల్‌రెడ్డి, సంపత్‌రెడ్డి, ఐలయ్య యాదవ్, మన్నె శ్రీనివాస్, నీల సత్యం, అసెంబ్లీ కో-కన్వీనర్ సురేష్, నాయకులు కోదండం శ్రీనివాస్‌రెడ్డి, కట్ట భాగ్యలక్ష్మి, పెంద్యాల శ్రీనివాస్, నాయిని సందీప్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గంగాడి మోహన్‌రెడ్డి

## సర్వేలో పొరపాట్లకు తావివ్వకూడదు

**జడ్‌పి సిఇవో ఎల్లయ్య**

**చిన్నశంకరంపేట, నవంబరు 22,ప్రభాతవార్త:** సమగ్ర కుటుంబ సర్వేలో ప్రజలు తెలిపిన వివరాలు పొందుపర్చాలని,ఎట్టిపరిస్థితుల్లో తప్పులకు తావివ్వకూడదని జడ్పీ సీఈవో ఎల్లయ్య సూచించారు.శుక్రవారం చిన్నశంకరంపేటలోని ఎంపీడీవో కార్యాలయాన్ని అకస్మిక తనికి చేసి, సర్వే డేటాను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.అంతర్జాలంలో వివరాలను సక్రమంగా నమోదు చేయాలని సర్వే డాటాలో ఉన్న వివరాలను పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని, ఎన్యూమరేటర్ల ఇంటికి వచ్చినప్పుడు కుటుంబంలోని ఒక్కరైనా సరే ఇంటి వద్ద ఉండి వివరాలను నమోదు చేయించుకోవాలన్నారు. ఎంపీడీవో దామోదర్, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.



ఎంపీడీవో కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో ఎల్లయ్య



ప్రశాంత్‌ను సన్మానిస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

## క్రికెట్ క్రీడాకారుడు ప్రశాంత్‌కు సన్మానం

**గజ్వేల్ టౌన్, నవంబరు 22 (ప్రభాతవార్త):** జాతీయ స్థాయి క్రికెట్ ఇండియా బికి ఎంపికైన ఛాలెంజర్ ట్రోఫీ టీం 24 ఇండియా బీ టీంలో ఆడుతున్న గజ్వేల్‌కు చెందిన ప్రశాంత్‌ను శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ గజ్వేల్‌కు చెందిన ప్రశాంత్ జాతీయ స్థాయిలో జరిగే క్రికెట్ పోటీలకు ఎంపిక కావడం అభినందనీయమన్నారు. ప్రశాంత్ జాతీయ స్థాయిలో రాణించి గజ్వేల్‌కు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, వైస్ చైర్మన్ జకియొద్దీన్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బెండె మధు, పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, కౌన్సిలర్లు ఉప్పల మెట్టయ్య, తలకొక్కుల దుర్గాప్రసాద్, గంగిశెట్టి రవీందర్, శ్యామల మల్లేశం, మాజీ సర్పంచులు దయాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు నర్సింగరావు, ఖాసీం, అజీం, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్వాసితులను ఎవరిని కదిలించినా కంట కన్నీరే

**-వారి త్యాగాలు కొందరికి భోగాలయ్యాయి.. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు**

**గజ్వేల్, నవంబరు 22 (ప్రభాతవార్త):** మల్లన్నసాగర్ నిర్వాసిత గ్రామాల్లో ఎవరిని కదిలించినా కంట కన్నీరు కనబడుతుందని, సర్వం కోల్పోయి అనాథలుగామారిన వారి బాధలు వర్ణనాతీతమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం గజ్వేల్ పట్టణ శివారులోని మల్లన్న సాగర్ ముంపు గ్రామాలను సందర్శించి ముంపు బాధితులను కలిసి మాట్లాడారు. కొందరు బాధితులు కంటతడి పెడుతూ తమ గోడును వెల్లబోసుకోగా బాధితులకు సిపిఐ అండగా ఉండి పోరాటం చేస్తుందని, సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అసెంబ్లీలో చర్చించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. సర్వం కోల్పోయిన బాధితుల త్యాగాలు కొందరు నాయకులకు భోగాలయ్యాయని విమర్శించారు. కాళేశ్వరం నిర్మాణం పేరుతో అన్ని రకాలుగా గొప్పగా ఆదుకుంటామని చెప్పిన కెసిఆర్ మల్లన్నసాగర్ ముంపు బాధితుల సమస్యలను పట్టించుకోకపోవడం, వారి సమస్యలగురించి ప్రభుత్వంతో పోరాడకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ విశ్రాంతి వీడి బయటకు రావాలని సూచించారు. మల్లన్నసాగర్ బాధితులు అడ్డా కూలీలుగా మారారని, వారిని ఆదుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందన్నారు. భూసేకరణ సమయంలో ఇచ్చిన ప్రతి హామీ అమలుకు కెసిఆర్ కట్టుబడి ఉండాలని ప్రభుత్వంతో పోరాటం చేసి గతంలో ఇచ్చిన హామీలు అన్నీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అనాధలుగా మారిన నిర్వాసితులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, జిల్లా మంత్రులు ఆదుకునేలా దృష్టి సారించి ప్రతి ఊరికి ఒక పాఠశాల, స్మశానవాటిక, తాగునీటి వసతులు, అర్హులందరికీ ప్యాకేజీలు కల్పించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ సిపిఐ ఇంచార్జ్ శివలింగు కృష్ణ, జిల్లా కార్యదర్శి మంద పవన్, మాజీ కార్యదర్శి దయానందరెడ్డి, నాయకులు స్వర్గం రాజేశం, శ్రీనివాస్ పాల్గొన్నారు.



ముంపు గ్రామాల బాధితురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సాంబశివరావు



శివపార్వతుల కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

## కనుల పండువగా శివపార్వతుల కళ్యాణం

**-ముగిసిన కొండపోచమ్మ ఆలయ వార్షికోత్సవ వేడుకలు**

**జగదేవ్‌పూర్, నవంబరు 22 (ప్రభాతవార్త):** శ్రీ కొండపోచమ్మ అమ్మవారి 23వ వార్షికోత్సవంలో భాగంగా మూడవ రోజు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణోత్సవాన్ని వేదపండితుల మంత్రోశ్చరణల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున భక్తులు పాల్గొని శివపార్వతుల కళ్యాణాన్ని వీక్షించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదాన్ని అందజేశారు. సాయంత్రం అమ్మవారిని ఆలయ పుర వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. అంతకు ముందు వార్షికోత్సవ వేడుకల్లో ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి బిఆర్ఎస్ నాయకులతో కలిసి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ రవికుమార్, తీగుల్‌నర్సాపూర్ తాజా మాజీ సర్పంచ్ రజిత రమేష్, మాజీ కొండపోచమ్మ చైర్మన్ న్యాలమడుగు హనుమంతరెడ్డి, లక్ష్మి నర్సింహారెడ్డి, ఆలయ సిబ్బంది కనకయ్య, హరిబాబు, అంజయ్య, చందు, అర్చక బృందం గోవర్ధన్, లక్ష్మణ్, కనకయ్య, ఐలయ్య, తిరుపతి, రమేష్, మాజీ ప్రజాప్రతినిధులు మాసూరి కావ్య దర్గయ్య, కొత్త కవిత, యాదవరెడ్డి, గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పనగట్ల శ్రీనివాస్‌గౌడ్, కొండపోచమ్మ మాజీ డైరెక్టర్ దాచారం కనకయ్య, కాంగ్రెస్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

**పిఆర్‌టియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు**



జిల్లా ఖజానా అధికారికి వినతిపత్రం అందజేస్తున్న పిఆర్‌టియు నాయకులు

**సిద్దిపేట రూరల్, నవంబరు 22, ప్రభాతవార్త:** ఉపాధ్యాయులకు సంబంధించిన సరెండర్, మెడికల్ బిల్లులు రెండేళ్ల నుంచి సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్నాయని వెంటనే మంజూరు చేయాలని పిఆర్‌టియుశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా ఖజానా అధికారి చందునాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిఆర్‌టియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మల్లుగారి ఇంద్రసేనారెడ్డి, అదరాసుపల్లి శశిధర్ శర్మలు మాట్లాడుతూ గత రెండేళ్లగా పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో పిఆర్‌టియు నాయకులు ముత్యాల సురేందర్‌రెడ్డి, మల్లారెడ్డి, వంగ వెంకట్రామిరెడ్డి, వంటేరు సత్యనారాయణరెడ్డి, ఎర్ర పార్థసారధి, పుల్లగుర్ల రామచంద్రారెడ్డి, తీగుళ్ల లింగం, లచ్చిరెడ్డి, కనకారెడ్డి, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుల గణన డేటా ఎంట్రీ నుంచి ఉపాధ్యాయులను తప్పించాలి : వంగ నర్సిరెడ్డి



మాట్లాడుతున్న తపస్ రాష్ట్ర నాయకుడు వంగ నర్సిరెడ్డి

**కొండపాక, నవంబరు 22, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులగణన సర్వేలో వివరాలను ఉపాధ్యాయులే కంపూటర్‌లో అప్‌లోడ్ చేయలని చెప్పడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తపస్ రాష్ట్ర నాయకులు వంగ నర్సిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు గల్లీలు తిరిగి ప్రాథమిక సమాచారం సేకరించడం పూర్తి కావస్తుందన్నారు. సేకరించిన సమాచారం మొత్తం డేటాను కంప్యూటర్‌లో ఎక్కించాలని అధికారులు చెప్పడం సరికాదన్నారు. ఇప్పటికే సర్వే వల్ల ప్రాథమిక విద్యకు తీవ్రంగా నష్టం జరిగిందన్నారు. పాఠశాలల్లో సిలబస్ పూర్తికాక విద్యార్థులకు నష్టం జరగడంతోపాటు, తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకం కోల్పోయే పరిస్థితులు వస్తున్నాయని తెలిపారు. అధికారులు చర్యలు తీసుకొని డాటా ఎంట్రీ పనుల నుండి ఉపాధ్యాయులను తప్పించాలని అయన కోరారు.

## నాచగిరి క్షేత్రంలో పద్మదల ఆకారంలో దీపోత్సవం

**వర్గల్, నవంబరు 22 (ప్రభాతవార్త):** మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన నాచగిరి లక్ష్మీనృసింహ్మస్వామి దేవాలయంలో కార్తీక దీపోత్సవ కార్యక్రమం 21వ రోజుకు చేరుకుంది. దేవాలయంలో స్వామివారికి నిత్య పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి అన్నపూర్ణ తెలిపారు. కార్తీక మాసం పురస్కరించుకొని శుక్రవారం పద్మదల ఆకారంలో ఏర్పాటుచేసిన దీపాలను మహిళా భక్తులు వెలిగించి స్వామివారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారి నామ స్మరణ చేస్తూ కార్తీక దీపోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ వేద పండితులు, అర్చకులు, సిబ్బంది సుధాకర్‌గౌడ్, నరేందర్, పాండు తదితరులు పాల్గొన్నారు.



పద్మదల ఆకారంలో దీపాలను వెలిగిస్తున్న మహిళా భక్తులు

Main-II(MDk)-NOV 22:Main-II(MDk)-NOV 22.qxd 11/22/2024 10:18 PM Page 1



# జోగిపేట మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ అరెస్ట్

## తప్పుడు ధృవీకరణ పత్రాలతో భూమిని కాజేసే యత్నం


జోగిపేట మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ డి.బి.నాగభూషణంను అరెస్ట్ చేసినట్లు చూపుతున్న ఎస్ఐ పాండు

**జోగిపేట, నవంబరు 22, ప్రభాతవార్త:** తప్పుడు ధృవీకరణ పత్రాలు సృష్టించి ప్రభుత్వం నిరు పేదలకు ఇచ్చిన భూమిని కాజేసేందుకు యత్నించిన జోగిపేటకు చెందిన మాజీ మార్కెట్ కమిటి ఛైర్మెన్ డి.బి.నాగభూషణంను శుక్రవారం అరెస్ట్‌చేసి కేసు నమోదు చేసినట్లు జోగిపేట ఎస్ఐ పాండు తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. జోగిపేటకు చెందిన డి.బి.నాగభూషణం అందోలులోని సర్వే నెంబరు 217లో గల 2 ఎకరాల 11 గుంటల భూమికి సంబంధించి ధరణి పోర్టల్‌లో కరెక్షన్ నిమిత్తం దరఖాస్తు చేసుకోగా, అందుకు సంబంధించిన రైతువారి పట్టా ధృవ పత్రాలను అందజేయాలని తహాశీల్దారు కార్యాలయం నుంచి ఫోన్‌లో కోరారు. ఈ మేరకు శ్రీకాంత్ అనే ప్రొఫెసర్ గజిటెడ్ సంతకాన్ని క్రాప్ చేసి రైతువారి పట్టామీద ఆ సంతకాన్ని, స్టాంపును కలర్ ప్రింట్ తీసి, నిజమైన పట్టా ధృవపత్రంగా తహాశీల్దారు కార్యాలయంలో అందచేశారు. దీనిని క్షుణ్ణంగా పరిశీలించి వీటిని తప్పుడు ధృవపత్రాలుగా నిర్ధారించుకున్న డిప్యూటి తహాశీల్దారు మధుకర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు మోసపూరితంగా ఇతరులకు చెందిన భూమికి ఆక్రమించుకునేందుకు ప్రయత్నించిన జోగిపేట మాజీ మార్కెట్ కమిటి ఛైర్మెన్ డి.బి. నాగభూషణంను అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించినట్లు జోగిపేట ఎస్ఐ పాండు తెలిపారు.

## నాగదేవత ఆలయంలో ఎంపి ప్రత్యేక పూజలు


ఎంపి రఘునందన్‌రావుకు స్వాగతం పలుకుతున్న ఆలయ కమిటీ బాధ్యులు

**జహీరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** పట్టణంలోని నాగదేవత, అయ్యప్పస్వామి ఆలయాలను శుక్రవారం మెదక్ బిజెపి ఎంపి రఘునందన్‌రావు దర్శించుకున్నారు. ఆలయాలకు చేరుకున్న ఎంపిని ఆలయ కమిటి బాధ్యులు సాదరంగా స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ఎంపి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శివాలయం ఆవరణలోని నాగదేవత ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి ఆలయంలో నిర్వహించిన మహాపడిపూజ కార్యక్రమంలో రఘునందన్‌రావు పాల్గొని దైవాన్ని దర్శించుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ ఎంపి బిబి పాటిల్, బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, నాగదేవత ఆలయ కమిటి బాధ్యులు అల్లాడి కృష్ణ, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత క్యాన్సర్ వైద్యశిబిరం

**జహీరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** ఈ నెల 23వ తారీఖున వికాస తరంగణి చిన్న జీయర్‌స్వామి ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు వికాస తరంగిణి అధ్యక్షులు అల్లాడి వీరేశంగుప్తా, కార్యదర్శి జె.ఉమామహేశ్వర్‌లు తెలిపారు. పట్టణంలోని పద్మశాలి భవనం, మార్కండేయ మందిరం ఆవరణలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు శిబిరం కొనసాగుతుందన్నారు. జహీరాబాద్ పరిసర ప్రాంతాలకు చెందిన మహిళలు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అల్లాడి వీరేశం గుప్తా, ఉమామహేశ్వర్‌లు సూచించారు.

## పాఠశాలను తనిఖీ చేసిన మండల ప్రత్యేకాధికారి


విద్యార్థులకు వడ్డించే భోజనాన్ని పరిశీలిస్తున్న మండల ప్రత్యేకాధికారి గీత

**జోగిపేట, నవంబరు 22, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను శుక్రవారం మండల ప్రత్యేకాధికారి గీత తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న భోజనంతో పాటు పాఠ్యాంశాల బోధన ఇతర అంశాల గూర్చి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేయటంతో పాటు మెను ప్రకారం భోజనం అందుతుందా అని తెలుసుకున్నారు.

## ఉపాధి హామీ పనులపై గ్రామసభ నిర్వహణ

**కొల్చారం, నవంబరు 22 ప్రభాతవార్త:** కొల్చారం మండల పరిధిలోని రంగంపేట గ్రామంలో శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద 2024-25 సంవత్సరంలో గ్రామంలో నిర్వహించే జాతీయ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పనులపై గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రియాంక అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉపాధి హామీ సిబ్బంది టీఏ సుధాకర్ గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ పోచయ్యలు హాజరై గ్రామంలో నిర్వహించే పనులపై సభలో చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో రంగంపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షులు గొండ కృష్ణ, నాయకులు వెంకట్ గౌడ్, అల్లి చందు, యాదయ్య, బాలరాజ్, నాగరాజు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యసేవలు అందించాలి

**పూడూరు, నవంబరు 22, ప్రభాతవార్త :** రోగులకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యసేవలు అందించాలని వికారాబాద్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ అన్నారు. శుక్రవారం పూడూరు మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సీజనల్ రోగాలకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. అంతకుముందు రికార్డులను, ఇన్‌పేషెంట్, ఔట్‌పేషెంట్, లాబొరేటరీ, మందులు, ప్రసవ, ఎఎన్స పరీక్ష గదులు, అంబులెన్స్ వ్యాక్సిన్ పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యాధి నిరోధక టీకాలు, ప్రసవములు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, వ్యాక్సినేషన్ కార్యక్రమాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎన్‌సిడి ప్రోగ్రాం అధికారిణి డా.నిరోష, జిల్లా ఎన్‌సిడి సమన్వయకర్త రేణు కుమార్, డిపిఓ మహేష్, సూపర్‌వైజర్లు, ఎఎన్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రేతకు రిమాండ్

**ఘట్‌కేసర్ రూరల్, నవంబరు 22, ప్రభాత వార్త:** గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి కోర్డుకు రిమాండ్‌కు తరలించిన సంఘటన పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సంఘటన వివరాలు సిఐ రాజువర్మ కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. పోచారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని అన్నోజిగూడ శ్రీలక్ష్మీనర్సింహ కాలనీకి చెందిన పి.మహేశ్ (19), చెడు అలవాట్లకు బానిసైన యువకుడు. ఎపిలోని అరకు నుండి తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి అక్రమంగా ఇక్కడికి తరలించి స్థానికంగా ఉన్న ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులకు అధిక ధరకు విక్రయిస్తూ అక్రమార్జనకు పాల్పడుతున్నాడు. అన్నోజిగూడలో గంజాయిని విక్రయిస్తుండగా పోలీసులు పట్టుకోగా నిందితుడి వద్ద నుండి 600 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గంజాయి విక్రయిస్తూ పట్టుబడిన నిందితుడి వద్ద నుండి గంజాయితో పాటు సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు నిందితుడిపై కేసు నమోదు చేసి కోర్టుకు రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## సేవాసంస్థ సేవలు అభినందనీయం

**కీసర, నవంబరు 22, ప్రభాతవార్త:** నాగారం మున్సిపాలిటీలోని ప్రముఖ సేవాసంస్థ శ్రేయోభిలాషి సేవలు అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం సేవాట్రస్టు వ్యవస్థాపకులు, అధ్యక్షులు విష్ణు జగత్, మేడ్చల్ జిల్లా ట్రస్టు అధ్యక్షులు పోతంశెట్టి వెంకటేశ్వర్‌రావు, కర్ర వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో నాగారం ప్రభుత్వ పాఠశాల ప్రధాన అధ్యాపకుల అధ్యక్షతన విద్యార్థులకు ఆట వస్తువులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ విద్యార్థుల చదువుకు, వారి బంగారు భవిష్యత్తు కొరకు ఉన్నత చదువులకు అన్ని విధాలుగా సహకరిస్తామని భవిష్యత్తులో ఇలాంటి సేవాకార్యక్రమాలు మరిన్ని జరగాలని కోరుకుంటూ సంస్థ సభ్యులకు అభినందనలు తెలిపారు. బిజెపి మేడ్చల్ రూరల్ జిల్లా కార్యదర్శి ఘనపురం శ్యాంసుందర్ మాట్లాడుతూ విద్యార్థులకు సమాజంలో విలువల అభివృద్ధికి, జ్ఞానానికి చదువు ఎంత ముఖ్యమో ఆటల ద్వారా వారి యొక్క మానసిక ఉల్లాసానికి విద్యార్థుల నైపుణ్య విలువలు అభివృద్ధి చెందడానికి క్రీడలు కూడా అంతే ప్రముఖ పాత్ర వహిస్తాయన్నారు. సమాజంలో ఇలాంటి సేవాసంస్థలు చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందిస్తున్నా న్నారు. భవిష్యత్తులో శ్రేయోభిలాషి సేవాసంస్థ మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.

## సర్వే డేటా ఎంట్రీని పరిశీలించిన ఆర్డీవో


సామాజిక కులగణన సర్వే డేటా ఎంట్రీని పరిశీలిస్తున్న ఆర్డీవో మహిపాల్ తదితరులు

**నర్సాపూర్ నవంబరు 22. ప్రభాతవార్త:** నర్సాపూర్ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులగణన సర్వే డేటా ఎంట్రీని శుక్రవారం నర్సాపూర్ ఆర్‌డివో మహిపాల్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎన్యుమరేటర్‌లు సేకరించిన సర్వే రిపోర్టును డేటాఎంట్రీలో ఏవిధంగా పొందుపరుస్తున్నారో ఆయన సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ డేటా ఎంట్రీలో ఎటువంటి తప్పులు లేకుండా చూడాలని ఆయన సిబ్బందికి సూచించారు. ఈ మేరకు డేటా ఎంట్రీని ఆయన క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా ఆర్డీవో మహిపాల్ సిబ్బందికి పలు సూచనలు, సలహాలను ఇవ్వడం జరిగింది. ఈ సమయంలో ఆయన వెంట మండల తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ మధులత, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## డేటా ఎంట్రీని పరిశీలించిన సిఈఓ


న్యాల్‌కల్‌లో సర్వే డేటా ఎంట్రీని పరిశీలిస్తున్న సిఈఓ జానకిరెడ్డి

**న్యాల్‌కల్, నవంబరు 22, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని మండల పరిషత్ కార్యాలయంలో సమగ్ర కుటుంబ సభ్యుల సర్వే వివరాల డాటా ఎంట్రీని సిఈఓ జానకిరెడ్డి శుక్రవారం పరిశీలించారు. డాటా ఎంట్రీలో తప్పులు దొర్లకుండా ఎంట్రీ చేయాలని ఆపరేటర్లను ఆదేశించారు. నమోదు సక్రమంగా జరిగేలా చూడాలని ఎంపిడిఓ కవలాస్ రాజశేఖర్‌కు సీఈఓ జానకిరెడ్డి సూచించారు.

## మండల ఎఫ్‌ఎల నూతన కార్యవర్గం


ఉపాధి హామీ ఎఫ్‌ఎల నూతన కార్యవర్గం

**న్యాల్‌కల్, నవంబరు 22, ప్రభాతవార్త:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్‌ల మండల నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. మండల కార్యవర్గం అధ్యక్షులుగా అబ్బాస్ అలీ, ఉపాధ్యక్షులుగా వైద్యనాథ్, ప్రధాన కార్యదర్శిగా బి.విఠల్, కోశాధికారిగా కె. సుకుమార్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు బి.రాజు, యం.అప్పన్న, భీమాంజనేయులు, వి.రేణుక, బి.మార్త, పి.మహానంద, అనిల్, వొన్నప్ప, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇష్టారాజ్యంగా బెల్టు షాపుల నిర్వహణ

**నవాబుపేట, నవంబరు 20 ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం విక్రయాలు కొనసాగుతున్నాయి. దీంతో సమయ పాలన లేకుండా మద్యం లభించడంతో కొందరు మత్తులో జోగుతున్నారు. మద్యం అందుబాటులో ఉండటంతో మోతాదుకు మించి మద్యం సేవిస్తున్న తీరుపై సర్వత్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ముఖ్యంగా గంగ్యాడ, అక్నాపూర్, మీనపలి కలాన్, చిట్టిగిద్ద రైల్వేస్టేషన్, నాగిరెడ్డిపల్లి, తదితరగ్రామాల్లో బెల్టుషాపుల నిర్వహణ అధికంగా ఉందని ఆయా గ్రామాల వారు చెబుతున్నారు. మద్యం విక్రయాలు వైన్ షాపును తలపిస్తోందంటున్నారు.

## 75 ఏళ్ల రాజ్యాంగ దినోత్సవం

**మెదక్ మున్సిపాలిటీ, నవంబరు 22 ప్రభాతవార్త:** ఈ నెల 24న ఆదివారం మెదక్ పట్టణంలోని ఇందిరాగాంధీ అవుట్ డోర్ ఆడిటోరియంలో 75 ఏళ్ల రాజ్యాంగ దినోత్సవ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నామని ఉత్సవ కమిటీ నాయకులు, టీజీవో నేత జెల్ల సుధాకర్, అంబేద్కర్ కాంస్య విగ్రహ కమిటీ అధ్యక్షుడు మందుగుల గంగన్న, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు దొంతి నరేందర్, డీబీఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, జిల్లా కార్యదర్శి దయాసాగర్‌లు తెలిపారు. శుక్రవారం మెదక్ పట్టణంలోని టీఎన్జీవో భవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందించిన భారత రాజ్యాంగానికి 75 ఏళ్లు నిండిన సందర్భంగా ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తరతరాలుగా కుల వ్యవస్థ మూలంగా విద్యకు, ఉపాధికి, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలకు దూరంగా నెట్టివేయబడి బానిసలుగా జీవిస్తున్న కోట్లాది మంది అణగారిన వర్గాల జీవితాలలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అందించిన భారత రాజ్యాంగం వెలుగులు నింపిందని తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు జరిగే రాజ్యాంగ దినోత్సవ సభకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య హాజరవుతున్నారని తెలిపారు. అదేవిధంగా హైకోర్టు న్యాయవాది పొన్నం దేవరాజ్ గౌడ్, బహుజన నాయకులు రాచకొండ వెంకన్న, మెదక్ మున్సిపల్ వైస్ ఛైర్మన్ మల్లికార్జున్ గౌడ్ తదితరులు హాజరవుతారని తెలిపారు. రాజ్యాంగ ఫలాలు పొందిన ప్రతి ఒక్కరూ ఈ రాజ్యాంగ ఉత్సవంలో పాల్గొని రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు.

## హలో మాల చలో జింఖానా పిలుపు


హలో మాల చలో జింఖానా వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**నారాయణఖేడ్ టౌన్, నవంబరు 22, ప్రభాతవార్త:** హలో మాల, చలో జింకానా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాల మహానాడు రిటైర్డ్ ప్రిన్సిపల్ ఉద్యోగుల సంఘం సలహాదారు అనంతయ్య సూచించారు. పట్టణంలోని అంబేద్కర్ భవనంలో శుక్రవారం నిర్వహించిన మాల మహానాడు ఆయా మండలాల నాయకులతో ప్రత్యేకంగా సమావేశం అయి కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహ కల్పించారు. కార్యక్రమంలో మాల మహానాడు ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి బి రాజు, మేకల విజయరావు, మల్లేశం, నర్సింగ్‌రావు, భీమసేన మారుతి రాజ్ కుమార్, తుకారం, పండరి తదితరులు పాల్గొన్నారు.

## వరల్డ్ ర్యాంకింగ్‌లో మంథన్ స్కూల్ 3వ స్థానం


వరల్డ్ ఇండియా స్కూల్ ర్యాంక్‌ను అందుకుంటున్న మంథన్ స్కూల్ బాధ్యులు

**రామచంద్రాపురం, నవంబరు 22, ప్రభాతవార్త:** ఎడ్యుకేషన్ వరల్డ్ ఇండియా స్కూల్ ర్యాంకింగ్‌లో తెల్లాపూర్ మున్సిపాలిటి పరిధిలోని మంథన్ స్కూల్‌కు భారత దేశంలో 16వ స్థానం, తెలంగాణలో 3వ స్థానం దక్కింది. సమగ్ర విద్యా విధానం, ఆయా విభాగాలలో సాధించిన ప్రతిభకు ఈ అవార్డులు దక్కాయి. 2024-25 విద్యాసంవత్సరానికి గాను ఈ ఘనత సాధించింది. ఎడ్యూకేషన్ వరల్డ్ ఇండియా స్కూల్ ర్యాంకింగ్ 2007లో ప్రారంభం అయింది. సర్వేలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యా నిపుణుల అభిప్రాయాల తీసుకుని ర్యాంకింగ్‌లు నిర్వహించారు. స్కూల్‌లో రాష్ట్రంలో 3వ ర్యాంకింగ్ రావడం పట్ల పాఠశాల బాధ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ అందుకు కృషి చేసిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్‌డిఓని కలిసిన నల్ల వెంకట్‌రెడ్డి

**కీసర, నవంబరు 22, ప్రభాతవార్త:** గతకొన్నిరోజులు క్రితం కీసర ఆర్‌డిఓగా బాధ్యతలు స్వీకరించిన సైదులుని జిల్లా బిజేవైఎం ఉపాధ్యక్షులు నల్ల వెంకట్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్ప గుచ్ఛంఅందజేశారు. ఇందులబిజెపినాయకులుమల్లారెడ్డి పాల్గొన్నారు.

# ఆలయాల్లో ఎంపి రఘునందన్‌రావు పూజలు

## -ఆలయాల్లో పూర్ణకుంభంతో ఎంపికి స్వాగతం


దత్తగిరి ఆశ్రమంలో ఎంపి రఘునందన్‌రావును సన్మానిస్తున్న పీఠాధిపతులు

**ఝరాసంగం, నవంబరు 22, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగంలోని శ్రీకేతకి సంగమేశ్వరస్వామి ఆలయం, మండల పరిధిలోని బర్దీపూర్ గ్రామంలోని దత్తగిరి ఆశ్రమాన్ని మెదక్ బిజెపి ఎంపి మాదవనేని రఘునందన్‌రావు దర్శించుకుని ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. దత్తగిరి ఆశ్రమంలో ద్వాదశ జ్యోతిర్లింగాలను, పంచ వృక్షాలను, ఝరాసంగంలోని శ్రీకేతకి సంగమేశ్వరస్వామివారి రుద్రాభిషేకం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆశ్రమానికి, ఆలయానికి చేరుకున్న రఘునందన్‌రావుకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కేతకి ఆలయ ఆవరణలోని అమృతగుండంలో ఎంపి పాదప్రక్షాళన చేసుకుని ఆలయంలో అర్చకులు వేదమంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దత్తగిరి ఆశ్రమంలో ఎంపిని ఆశ్రమ పీఠాధిపతులు వైరాగ్యశిఖామణి అవధూతగిరి మహారాజ్ (అప్పగారు), మహంత్ డాక్టర్ సిద్ధేశ్వరానందగిరి మహారాజ్‌లు ఆశీర్వచనాలు చేసి శాలువాతో సత్కరించారు. ఎంపి రఘునందన్‌రావు వెంట బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, నాయకులు మొగుడంపల్లి శ్రీనవాస్‌గౌడ్, సుధీర్ బండారి, ప్రొద్దుటూరు శ్రీనివాస్‌గుప్తా, విశ్వనాథ్ స్వామి, బంటు విశ్వనాథ్, కర్కం నాగేందర్, వైద్యనాథ్ తదితరులు ఉన్నారు.

## రక్తదాన శిబిరం ఏర్పాటు

**కడ్తాల్, నవంబరు 22, ప్రభాత వార్త:** టోల్ ప్లాజా వద్ద ఇటీవల రోడ్డు ప్రమాదంలోమరణించిన తుప్పరి రాజు, సిద్దిగారి మహేష్‌ల, జ్ఞాపకంగా వారి స్నేహితులు ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని కడ్తాల్ మాజీజెడ్పిటిసి జర్పుల దశరథ్‌నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజుమహేష్ మంచి మిత్రులుగా ఉంటూ రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ఒకేసారి మరణించడం చాలా బాధాకరం. వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు ధైర్యం అందించాలని వారు కోరారు. రాజుమహేష్ ఇద్దరు మంచి స్నేహితులని వారిస్నేహాన్ని గుర్తుగా ఈరోజు వారి స్నేహి తులు ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి తమ స్నేహభావాన్ని చాటు కున్నారని తెలిపారు. స్నేహ విలువను మరొక్కసారి గుర్తుచేసుకున్న వారి స్నేహితులను ఆయన అభినందించారు. మాజీ సర్పంచ్ లక్ష్మి నరసింహ రెడ్డి, మాజీ ఎంపిటిసి లక్ష్మయ్య, రైతుసమితి అధ్యక్షులు నరసింహ, నాయకులు జాంగిర్, కృష్ణ, అంజి, రాంచందర్ నాయక్, అశోక్, శ్రీను, రాజా, శ్రీకాంత్, శివ, రాజశేఖర్ నాయకులు యువకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**ఆమనగల్లు, నవంబరు 22, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందజేస్తున్న ఆహారంలో రాజీ పడకుండా నాణ్యత ప్రమాణాలను తప్పకుండా పాటించాలని ఆమనగల్ మండల విద్యాధికారి పాండు పాండు అన్నారు. ప్రభుత్వ ఆదేశానుసారం విద్యార్థులకు అందించే ఆహారంలో మెనూ ప్రకారమే నాణ్యతతో ఆహారాన్ని అందించాలని ఆయన సూచించారు. శుక్రవారం మండల వనరుల కేంద్రంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ పలు అంశాల గురించి వివరించారు. అన్ని పాఠశాలల్లో నాణ్యమైన మధ్యాహ్న భోజనం విద్యార్థులకు అందించాలని, ఉపాధ్యాయులు అంకితభావంతో కూడిన సమయ పాలన పాటించాలన్నారు.3. డిసెంబర్ 4 వ తేదిన నేషనల్ అచీవ్మెంట్ తుది పరీక్షను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనుమతి లేనిదే ఉపాధ్యాయులు పాఠశాలలకు గైర్హాజరు కాకూడదనీ. విద్యార్థుల సంఖ్యను పెంచి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలన్నారు. ప్రతి పాఠశాలలో అన్ని రకాల రిజిస్టర్ అందుబాటులో ఉంచాలని సూచించారు.. ప్రధానో పాధ్యాయులు రామలక్ష్మి, పద్మతోపాటు మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోప్రధ్యాయులు, సిబ్బంది సాయికుమార్, షైక్ అహ్మద్, కిషన్ పాల్గొన్నారు.

## ప్రాణాలను కాపాడిన పోలీసులు

**ఆమనగల్లు నవంబరు 22 ప్రభాతవార్త :** వ్యాపారంలో వచ్చిన నష్టాలు, ఒడిదుడుకులతో జీవితంపై విరక్తి చెందిన ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నం చేస్తుండగా చాకచక్యంతో ఆమనగల్ పోలీసులు పట్టుకొని నిండు ప్రాణాన్ని కాపాడిన ఘటన శుక్రవారం ఆమనగల్లు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. వివరాలలోకి వెళితే... హైదరాబాద్ నగరంలోని చంపాపేట్ ప్రాంతానికి చెందిన నరసింహ గౌడ్ శుక్రవారం ఆమనగల్లు పరిసర ప్రాంతాలకు చేరుకుని ఫోన్ ద్వారా తాను ఆత్మహత్య చేసుకుని చనిపోతున్నట్లు కుటుంబ సభ్యులకు వీడియో కాల్ ద్వారా సమాచారం అందించారు. దీంతో వారు వెంటనే 100 డయల్ చేసి సమస్యను పోలీస్ శాఖకు సమాచారం ఇచ్చారు. ఈ మేరకు సమాచారం అందుకున్న ఆమనగల్ పోలీసులు ఎస్సై బి.వెంకటేష్, పోలీసులు మల్లేషం, రఘు నాయక్ రంగంలోకి దిగి ఫోన్ ట్రాక్ ద్వారా ఆత్మహత్యకు ప్రయత్నిస్తున్న నరసింహ గౌడ్ కోసం తీవ్రంగా శ్రమించి ఆచూకి అందుకున్నారు. అనంతరం ఆయనను మాటలలోకి దింపి పోలీస్ స్టేషన్‌కు తరలించి కౌన్సిలింగ్ ఇచ్చారు. కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి వారికి అప్పగించారు. కాగాపోలీసులు చాకచక్యంతో వ్యవహరించిన తీరుపై సిఐ ప్రమోద్ కుమార్‌తో పాటు ప్రజలు సైతం ప్రశంసలు కురిపించారు.

## కిడ్నీ బాధితుడికి సింఎం రిలీఫ్ ఫండ్ సాయం

**షాద్‌నగర్, నవంబరు 22, ప్రభాతవార్త:** నందిగామ మండలం ఈదులపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ చారి అనే యువకుడు గత కొంతకాలంగా కిడ్నీవ్యాధితో బాధపడుతున్నాడు. ముఖ్యమంత్రి సహాయ నిధికోసం దరఖాస్తు చేసుకోవడంతో ఒకలక్షా 20 వేల రూపాయలు ప్రభుత్వం నుండి బాధితుడికి మంజూరయ్యాయి. ఈసందర్భంగా శుక్ర వారం ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సిఎం సహాయనిధి చెక్కును బాధితుడు శ్రీనివాస్ చారికి అందజేశారు. ఇందులో ఈదులపల్లి మాజీ సర్పంచ్ రాజుగౌడ్, రాయికల్ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ తుపాకుల శేఖర్, లింగారెడ్డిగూడ అశోక్ పాల్గొన్నారు.

## కెటిఆర్ ట్వీట్‌లపై కాంగ్రెస్ నేత విమర్శ

**షాద్‌నగర్, నవంబరు 22, ప్రభాతవార్త:** కాకి రెట్ట వేస్తే కూడా అది కెసిఆర్ ఘనతగా చెప్పుకునే కెటిఆర్ పాత చింతకాయ పచ్చడి మాటలు మానుకోవాలని షాద్‌నగర్ కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నంద్యాల పుల్లారెడ్డి శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో విమర్శించారు. ఇప్పుడుతెలంగాణలో ఉన్నది కాంగ్రెస్ ఇందిరమ్మ రాజ్యమని, రేవంత్‌రెడ్డి పాలనలో జనరంజక పాలన కొనసాగుతుందని, ఆడబిడ్డలకు గృహలక్ష్మి, కళ్యాణలక్ష్మి, ఉచిత కరెంటు, పింఛన్ల పెంపు, 2లక్షల రుణమాఫీ, పంటలకు మద్దతు ధర వంటి పథకాలతో ప్రజలుమెచ్చే పాలనను అందిస్తుందని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ లాగా కాంగ్రెస్ కమీషన్ల పార్టీ కాదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం 7లక్షల కోట్ల అప్పు చేసి ప్రజల నడ్డివిరిచిందన్నారు. ఆర్థిక స్థితిని మెరుగు పరిచి, ఇచ్చిన హామీలకు కార్యరూపం దాల్చుటకు కొంత సమయం పడుతుందని, అప్పుడే రాజకీయాలు మొదలుపెట్టి తమ అక్కసు వెళ్లగక్కుతున్నారని విమర్శించారు.

## సర్వేబాధ్యత ఉపాధ్యాయులకు కేటాయించ వద్దు

**కీసర, నవంబరు22, ప్రభాతవార్త:** సర్వేవివరాలను ఆన్‌లైన్ నమోదు బాధ్యత ఉపాధ్యాయులకు కేటాయించవద్దని టియుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి లచ్చుమళ్ల వెంకన్న డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు కీసరలో మాట్లాడుతూ నవంబరు 6 నుంచి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక పూట బడిలో విద్యను బోధిస్తూ రెండవ పూట ఇంటింటికి తిరిగి సమగ్ర కుటుంబ ఆర్థికసామాజిక విద్యసర్వేలోపాల్గొంటూవివరాలు సేకరిస్తున్నారన్నారు. ఈ నెల28 వరకు వివరాల నమోదుకార్యక్రమం ఐపోతుందన్నారు. వాటి ఆన్‌లైన్ నమోదుకు ఇతరులకు అప్పగించి ఉపాధ్యాయులను పాఠశాలకే పరిమితం చేసి విద్యా సంవత్సరాన్ని కాపాడాలన్నారు.

## పజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

**కీసర, నవంబరు 22, ప్రభాతవార్త:** ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని దమ్మాయిగూడ మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీతశ్రీకాంత్ గౌడ్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో రూపా యలు 30లక్షలు ఎంఎల్‌సి నిధులతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ దశలవారిగా ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. కాలనీలలో భూగర్భ మురికి కాలువలు, సీసీ రోడ్ల నిర్మాణాలకు ప్రాధాన్యత నిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**అల్లాదుర్గం, నవంబరు 22, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మండల పరిధిలోని గొల్లకుంట తండాకు చెందిన వదిత్య రాజు శుక్రవారం మృతి చెందాడు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం... నాలుగు రోజుల క్రితం వదిత్య రాజు అందోల్ మండలంలోని జయో పెట్రోల్ బంక్ వద్ద 161వ జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో చికిత్స నిమిత్తం హైద్రాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స అందుకుంటూ శుక్రవారం కానరాని లోకాలకు చేరిపోయాడన్నారు.

## నీట మునిగి వ్యక్తి మృతి

**పాపన్నపేట, నవంబరు 22, ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తుస్తు నీట మునిగి వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం ఏడుపాయల చెక్‌డ్యాం వద్ద చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండల పరిధిలోని దువ్వెనపల్లి గ్రామానికి చెందిన చాకలి సాయిలు (35) ఏడుపాయలలో బంధువుల విందులో పాల్గొనేందుకు వచ్చి స్నానం ఆచరించేందుకు చెక్‌డ్యాంలో స్నానం ఆచరిస్తుండగా ప్రమాదవశాస్తు నీటిలో మునిగి మృతి చెందాడన్నారు. మృతుడి భార్య రాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు. మృతుడికి ఇద్దరు కుమారైలు ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.



మాట్లాడుతున్న హరికృష్ణ

## ప్రభుత్వ పథకాలను పేదవాడికి అందేలా కృషిచేద్దాం

### కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ

**సిద్దిపేట రూరల్, నవంబరు 22, ప్రభాతవార్త :** ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పథకాలను ప్రతి పేదవాడికి అందేలా ప్రతి ఒక్కరం కృషి చేద్దామని సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ అన్నారు. సిద్దిపేట రూరల్ మండలం ఇరుకోడులోని లావణ్య గార్డెన్‌లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని ప్రతి కార్యకర్త గ్రామాల్లో సైనికుల్లా పని చేయాలన్నారు. ప్రతి పల్లెకు తిరిగి కార్యకర్తలకు, ప్రజలకు అండగా ఉంటానని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటైన 11 నెలలో 55 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత సిఎం రేవంత్‌రెడ్డికే దక్కుతుందన్నారు. నియోజకవర్గానికి 3500 ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని, త్వరలో గ్రామసభలు నిర్వహించి పేదలకు ఇళ్లు నిర్మించుకోవడానికి మంజూరు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు లక్ష్మీ, పూజల గోపికృష్ణ, మంద పాండు, అంజిరెడ్డి, మల్లారెడ్డి, సదాశివరెడ్డి, మహేందర్‌రెడ్డి, రాజాబహదూర్‌రెడ్డి, రాజేష్‌ఖన్నా, ప్రతాప్, శ్రీనివాస్, నవీన్, రాజు, సత్యనారాయణగౌడ్, అంజిరెడ్డి, వనజ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి : డిసివో



ధాన్యం తేమ శాతాన్ని పరిశీలిస్తున్న డిసిఓ నాగేశ్వరరావు

**ములుగు, నవంబరు 22 (ప్రభాతవార్త):** ధాన్యం కొనుగోలును వేగవంతం చేసి మిల్లులకు పంపించాలని డిసిఓ నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం ములుగు మండలంనర్సాపూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అసిస్టెంట్ రిజిస్ట్రార్ రఘోత్తంరెడ్డి, సీనియర్ ఇన్‌స్పెక్టర్ రవితో కలిసి సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా డిసిఓ నాగేశ్వరరావు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. సన్న, దొడ్డు రకం ధాన్యాన్ని వేర్వేరుగా మిల్లులకు పంపించాలన్నారు. ఆయన వెంట పిఎసిఎస్ సీఈవో రమేష్‌బాబు, ఏఈఓ నివేదిత, కొనుగోలుకేంద్రం ఇంచార్జ్ అశోక్ ఉన్నారు.

## మాహా ధర్నాకు తరలిన హుస్నాబాద్ మాలలు



పాదయాత్రలో పాల్గొన్న పాల్గొన్న హుస్నాబాద్ మాలలు

**హుస్నాబాద్ రూరల్, నవంబరు 22, ప్రభాతవార్త :** ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా జాతీయ మాలమహానాడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మాలల మహా పాదయాత్ర శుక్రవారం సిద్దిపేటకు చేరుకున్న సందర్భంగా ఈ యాత్రను విజయవంతం చేసేందుకు మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న రాజు,మేడి అంజయ్యల ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల నుండి మాలలు, మాల ఉపకులాల ప్రజలు పెద్దఎత్తున తరలి వెళ్లి సంఘీభావం తెలిపారు. యాత్రకు హుస్నాబాద్ నుండి బయలు దేరిన నాయకులు ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ డిసెంబరు 1వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించే సింహగర్జన మహాసభకు మాలలు,ఉపకులాలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పాదయాత్రకు తరలివెళ్లిన వారిలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తలారి నర్సయ్య,,మల్లేశ్వరి, నియోజకవర్గ కన్వీనర్ ఆరె కిశోర్, మీడియా సెల్ కన్వీనర్ జాల శ్రీనివాస్, నాయకులు రాజు,శ్రీరాం, సుమన్, సాయి పరమేష్, యాస శ్రీనివాస్, వెంకటస్వామి, ప్రసాద్, కొమురయ్య, మహేష్‌బాబు, రాజమౌళి, తిరుపతి, కేడం రాజు పాల్గొన్నారు.

## బిఎస్‌పి పోరాట ఫలితమే సంతలో వెటర్నరీ డాక్టర్

### నియోజకవర్గ ఇన్‌చార్జి రవీందరగ్‌గౌడ్



సంతలో వెటర్నరీ డాక్టర్‌తో మాట్లాడుతున్న బిఎస్పి నాయకులు

**హుస్నాబాద్ టౌన్, నవంబరు 22, ప్రభాతవార్త:** పట్టణంలో ప్రతి శుక్రవారం జరిగే పశువుల వార సంత నుండి కొద్ది సంవత్సరాలుగా పశువులు, లేగదూడలు, ఎడ్లు, దున్నపోతులను వెటర్నరీ డాక్టర్ల అనుమతి లేకుండా వధశాలలకు తరలిస్తున్నారని అంగట్లో(సంత) వెటర్నరీ డాక్టర్లు ఉండే విధంగా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని కొద్ది రోజులుగా ధర్నాలు చేయగా ఈ శుక్రవారం రోజున మున్సిపల్ అధికారులు అంగట్లో వెటర్నరీ డాక్టర్‌లను కేటాయించడం పట్ల బిఎస్‌పి నియోజకవర్గ ఇంచార్జీ పచ్చిమట్ల రవిందర్‌గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. బిఎస్‌పి పోరాటాల ఫలితంగానే పశువుల సంతలో వెటర్నరీ డాక్టర్ ఏర్పాటయ్యారన్నారు. ఈ నేపథ్యంలో బిఎస్పి నాయకులు వెటర్నరీ డాక్టర్‌ను కలిసి అంగట్లో జరుగుతున్న అవినీతిని గురించి వివరించారు. వచ్చే వారం నుండి వధశాలకు ఎలాంటి పశువులను విక్రయించాలో బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. వెటర్నరీ డాక్టర్‌ను కలిసిన వారిలో బిఎస్పి నియోజకవర్గ అధ్యక్షులు వేల్పుల రాజు, నాయకులు శంకర్, సుధాకర్ తదితరులు ఉన్నారు.

## సేంద్రీయ సాగు వైపు మొగ్గు చూపాలి : ఎవో

**చిన్నశంకరంపేట, నవంబరు 22, ప్రభాతవార్త:** రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, సేంద్రియ సాగువైపు మొగ్గు చూపాలని మండల వ్యవసాయాధికారి లక్ష్మీ ప్రవిణ్ తెలిపారు. శుక్రవారం చిన్నశంకరంపేటలోని రైతు వేదిక భవనంలో మండల రైతులకు సేంద్రియ వ్యవసాయంపై సెహగల్ స్వచ్ఛంద సంస్థ, హెచ్‌ఎఫ్‌సీ బ్యాంకు ఆద్వర్యంలో అవగాహన కల్పించారు. సేంద్రియ పద్దతులను పాటిస్తూ వ్యవసాయం చేస్తే భూసారం పెరిగి అధిక లాబాలను అర్జించవచ్చని తెలిపారు. రసాయానాలు అధికంగా వాడకం ద్వారా భూసారం తగ్గి, నీటి కాలుష్యం ఏర్పడుతుందన్నారు. ఆదునిక యంత్రాలను ఉపయోగించి కలుపు, నాటు వేయడం పద్దతుల ద్వారా రైతులకు ఖర్చు తగ్గుతుందన్నారు. పంటమార్పిడి చేస్తూ ఉండాలని, సేంద్రియ పద్ధతిలో పండించిన పంటలకు మార్కెట్లో మంచి గిరాకిఉందని తెలిపారు. పండ్ల తోటలు, కూరగాయలు, ఆయిల్పామ్ పంటలను వేయడం ద్వారా దీర్ఘకాలిక లాబాలను పొందవచ్చని అన్నారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి గౌతమ్, రైతులు పాల్గొన్నారు.

# ఫార్మాసిటీ కంపెనీ ఏర్పాటుకు సిపిఐ వ్యతిరేకం

### సిపిఐ శాసనసభపక్ష నేత, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశిరావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్యలు రేకెత్తించేలా కొన్ని పార్టీలు ప్రయత్నాలు చేస్తున్నాయని సిపిఐ శాసనసభపక్ష నేత, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. సిద్దిపేటలోని ఎడ్ల గురువారెడ్డి భవనంలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డితో కలిసి శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిజెపి, బిఆర్ఎస్ సీక్రెట్ ఎజెండాతో రాష్ట్రంలో గందరగోళం సృష్టించి రాజకీయ లబ్దిపొందడానికి కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. సిఎంను మారుస్తారంటూ అబద్దపు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. హిందు, ముస్లింల మధ్య గొడవలు సృష్టించడానికి బిజెపి ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. లగచర్ల ఘటనలో బిజెపి, బిఆర్ఎస్ గిరిజనులు భూములు ఇవ్వమంటున్నారని దానిని అసరగా చేసుకొని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. రైతుల భూములలో ఫార్మాసిటీ కంపెనీ ఏర్పాటు చేయడాన్ని సీపీఐ వ్యతిరేకిస్తుందన్నారు. ఫార్మాసిటీ కంపెనీ జనవాసం లేని ప్రాంతంలో నిర్మించాలన్నారు. పార్మాసిటీకోసం గిరిజనుల నుంచి భూములు తీసుకోకుండా వారి భూములు వారికే దక్కాలన్నారు. గిరిజనుల భూముల జోలికి రామని ప్రభుత్వం చెప్పాలన్నారు. బిఆర్ఎస్ సర్కారు హయాంలో కాళేశ్వరం పేరిట బలవంతంగా భూములు లాక్కొని ఆర్అర్ ప్యాకేజీ డబ్బులు ఇవ్వలేదన్నారు. కాళేశ్వరం పేరుతో రైతులను బలిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్‌లాగా కాంగ్రెస్ ప్రభుత్వం తప్పులు చేయొద్దన్నారు. బిఆర్ఎస్ 10 ఏళ్లపాటు రాష్ట్రాన్ని పరిపాలించి దివాళ తీయించారని చెప్పుకొచ్చారు. రైతులకు రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయాలని ప్రభుత్వానికి సూచించారు. పెన్షన్లు, రేషన్ కార్డులు పెద్ద ఖర్చు కాదని వెంటనే అందించాలన్నారు. ప్రభుత్వం ఏమి చేశారు..ఏమి చేయబోతున్నారో శ్వేతపత్రం విడుదల చేయాలని సూచించారు. డిసెంబరు 26 తో సిపిఐ పార్టీ ఆవిర్భంచి వందేళ్లు అవుతుందని.. సజీవంగా ఉన్న పార్టీ ఏదైనా ఉంది అంటే అది సిపిఐ అన్నారు. అధికారానికి దూరంగా ఉన్నా ప్రజల్లో మాత్రం సజీవంగా ఉన్నామన్నారు. అమరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని పార్టీని మరింత పటిష్టం చేస్తామని వంద ఏళ్ల పార్టీ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శ మంద పవన్, నాయకులు వనేష్, లక్ష్మణ్, శంకర్, సత్యానారాయణ, జనార్ధన్, ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.



కొండపోచమ్మను దర్శించుకున్న ఆలయ డైరెక్టర్లు

## కొండపోచమ్మను దర్శించుకున్న ఆలయ డైరెక్టర్లు

**జగదేవ్‌పూర్, నవంబరు 22 (ప్రభాతవార్త):** గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గ్రూపు రాజకీయాల నేపథ్యంలో శ్రీకొండపోచమ్మ అమ్మవారి పునర్జీవన కమిటీలో ఒకే వర్గానికి చెందిన నలుగురికి ఆలయ డైరెక్టర్లుగా అవకాశం రావడంతో వారు శుక్రవారం అమ్మవారిని దర్శించుకోవడానికి రాగా మరో వర్గానికి చెందిన నాయకులు, స్థానికులు అడ్డుకుంటారనే సమాచారంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జగదేవ్‌పూర్, ములుగు, గౌరారం ఎస్ఐలతోపాటు గజ్వేల్ రూరల్ సిఐ ఆలయంవద్ద పోలీస్ బందోబస్తు చేపట్టారు. టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్‌రావు, తీగుల్ మాజీ సర్పంచ్ కప్పర భానుప్రకాష్‌రావుతో కలిసి నూతనంగా నియమించబడిన ఆలయ డైరెక్టర్లు మెండె ఆగమల్లు, లింగాల వజ్రమ్మ, కోట ఆశయ్య, నరేష్‌లు శ్రీకొండపోచమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బండారు శ్రీకాంత్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, కొండపోచమ్మ ఆలయ కమిటీ నియామకమే దీనికి నిదర్శనమన్నారు. నూతనంగా నియమించబడిన ఆలయ డైరెక్టర్లలో కూలీపని చేస్తూ, మేస్త్రీ పని, వ్యవసాయం చేసి జీవనం సాగించే వారికి అవకాశం కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిందని అన్నారు. ఆలయ డైరెక్టర్లుగా నియమించినందుకు సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, నాయకులు మైనంపల్లి హనుమంతరావులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి నాయిని యాదగిరి, ములుగు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గుప్త, మాజీ ఎంపిటిసి బరిగె సావిత్రి నర్సింలు, మాందాపూర్ మాజీ సర్పంచ్ లింగాల బిక్షపతి, నాయకులు దాసు, రతన్, అనిల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

### మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు

**చిన్నశంకరంపేట, నవంబరు 22, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, రైతుల ప్రభుత్వం కాంగ్రెస్ అని మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు తెలిపారు. శుక్రవారం చిన్నశంకరంపేటలోని ఎంపీడీవో కార్యాలయంలో కళ్యాణలక్ష్మీ, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై వివిధ గ్రామాలకు చెందిన 18 మంది లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ప్రభుత్వం సన్నాలకు రూ.500రూపాయాలు మంజూరు చేసిందని, జిల్లా వ్యాప్తంగా 470దాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి దాన్యాన్ని సేకరిస్తున్నామని, భారాస నాయకులు రైతులకు చెడు ప్రచారం చేయడం సిగ్గు చేటన్నారు. భారాస నాయకుల మాటలు విని రైతులు అధైర్యపడవద్దని, చివరి గింజ వరకు దాన్యం కొనుగోలు కేంద్రాలు ఉంటాయని తెలిపారు. మెదక్ జిల్లాలో ఈరోజు జరిగిన ప్రమాదం దురదృష్టకరమని ప్రమాదంలో మరణించిన వారికి సానుభూతి తెలియజేస్తూ మరణించిన వారికి పోస్టుమార్టం తొందరగా నిర్వహించి బాడీ త్వరగా అప్ప చెప్పే విధంగా పటిష్ట చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ప్రమాదంలో గాయపడిన వారిని చికిత్సలు అందించి త్వరగా కోలుకునే విధంగా ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నానని తెలిపారు కార్యక్రమంలో తహసీల్దార్ మన్నన్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు సత్యనారాయణ, రాజిరెడ్డి, గంగానరేందర్, రమేష్, జీవన్, గణేష్, రాజశేఖర్, బిక్షపతి, మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



లబ్దిదారులకు చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే రోహిత్‌రావు

## గీతంలో న్యూక్లియర్ మాగ్నెటిక్ రెసొనెన్స్‌పై వర్క్‌షాప్

**పటాన్‌చెరు, నవంబరు 22, ప్రభాతవార్త:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఫార్మాస్యూటికల్, బయోమెడికల్ అప్లికేషన్స్ కోసం చిన్న మాలిక్యూల్స్ న్యూక్లియర్ మాగ్నెటిక్ రెసొనెన్స్(ఎంఎన్ఆర్)పై మూడు రోజుల వర్క్‌షాపును డిసెంబర్ 12 నుంచి 14వ తేదీ వరకు నిర్వహించనున్నారు. మూర్తి పేరిట గీతంలో నెలకొల్పిన అధునాతన అనలిటికల్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఫెసిలిటీపై బహుళ విభాగ పరిశోధనా కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యశాలలో పాల్గొనేవారికి ఎన్ఎంఆర్ స్పెక్ట్రో స్కోపీలో అవసరమైన జ్ఞానం, ఆచరణాత్మక నైపుణ్యాలను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది ముఖ్యంగా చిన్న అణువులు, యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రిడియంట్స్ (ఏపీఐలు), మలినాలు, శరీర ద్రవాలలోని బయోమార్కర్ల నిర్మాణాత్మక లక్షణాలపై దృష్టి సారిస్తుంది. దేశవ్యాప్తంగా ఉన్న ప్రతిష్టాత్మక విద్యాపరిశోధనా సంస్థల నుంచి ప్రముఖ శాస్త్రవేత్తలు పాల్గొని తమ అనుభవం, నైపుణ్యాలను సదస్యులకు వివరించనున్నారు. లక్నోలోని బయోమెడికల్ పరిశోధనా కేంద్రం ప్రొఫెసర్ నీరజ్ సిన్హా, ప్రొఫెసర్ దినేష్ కుమార్, హైదరాబాద్ లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీకి చెందిన డాక్టర్ ఏఎస్ఎస్ శర్మ, డాక్టర్ జి.జితేందర్‌రెడ్డి, నైపర్ ప్రొఫెసర్ రాజేష్ సొంటి తదితరులు ముఖ్య వక్తలుగా పాల్గొననున్నారు. దీనిని యువ అధ్యాపకులు, శాస్త్రవేత్తలు, పరిశోధక విద్యార్థుల కోసం రూపొందించారు. ఈ కార్యశాలలో పాల్గొనేవారు అత్యాధునిక 500 మెగాహెర్ట్జ్ ఎన్ఎంఆర్ స్పెక్ట్రోమీటర్ తో శిక్షణ, స్పెక్ట్రల్ ప్రాసెసింగ్ లో విలువైన అనుభవాన్ని పొందేందుకు అవకాశం ఉంటుంది. పరిమిత సంఖ్యలో (కేవలం 30 మందికి) మాత్రమే ఈ కార్యశాలలో పాల్గొనే అవకాశం కల్పిస్తున్నారు. ఆసక్తి ఉన్న వారు దరఖాస్తు చేసుకుంటే, వారు చేపట్టిన పరిశోధన ఆధారంగా, ఎంపిక చేసిన వారిని అనుతించనున్నారు. ఇతర వివరాల కోసం 7259 88 5177, 9951 286 720ను సంప్రదించాలని తెలిపారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ మన్నన్

**చిన్నశంకరంపేట, నవంబరు 22, ప్రభాతవార్త:** రైతులు పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు తరలించి సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ మన్నన్ సూచించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన దాన్యంను తూకం వేసి వెంటనే తరలించాలని నిర్వాహకులకు సూచించారు. శుక్రవారం మండల పరిధి కోర్విపల్లిలో దాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. కేంద్రాలలో లారీల కొరత లేకుండా చూసుకోవాలని, రైతుల సౌకర్యాలు కల్పించాలన్నారు. తూకంలో అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు.

## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి : ఎపిఎం

**చిన్నశంకరంపేట, నవంబరు 22,ప్రభాతవార్త:** స్వయం ఉపాధితో మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలని ఎపిఎం లక్ష్మీ నారాయణ అన్నారు. శుక్రవారం చిన్నశంకరంపేటలో ఐకేపీ ఆధ్వర్యంలో 20 మంది మహిళా సంఘం సభ్యులకు నాటుకోడి పిల్లలను పింపిణీ చేశారు. మహిళా సంఘం సభ్యులు స్త్రీశక్తి ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సంఘాల అభివృద్ధికి పాటు పడాలని సూచించారు. కార్యక్రమంలో సీసీ యశోద, రాజు, ధనలక్ష్మీ పాల్గొన్నారు.



మహిళ సంఘం సభ్యులకు కోడిపిల్లలను అందిస్తున్న దృశ్యం

## వరి కొయ్యలు కాలిస్తే పంట దిగుబడిపై ప్రభావం

### ఎఇవో శివకుమార్

**కోహెడ, నవంబరు 22, ప్రభాతవార్త :** వరి కొయ్యలు కాలిస్తే భూసారం దెబ్బతిని అవసరమైన సూక్ష్మజీవులు చనిపోయి దిగుబడులపై తీవ్ర ప్రభావం పడుతుందని ఎఈఓ శివకుమార్ అన్నారు. మండల పరిధిలోని కూరెల్ల, పరివేద, శనిగరం గ్రామాలలో వరి కొయ్యలు కాల్చడం వల్ల జరిగే నష్టాలపై శుక్రవారం రైతులకు అవగాహన కల్పించారు. నిప్పుతో భూసారం దెబ్బతింటుందని సాగుకు ఉపయోగపడే పోషకాలైన నైట్రోజన్, ఫాస్పరస్, పొటాషియంవంటి పోషకాలు అవిరైపోవడంతోపాటు భవిష్యత్‌లో పంట దిగుబడిపై ప్రతికూల ప్రభావం పడుతుందన్నారు. రైతులకు ఊపిరితిత్తులకు సంబం ధించి సమస్యలు వస్తాయన్నారు. రైతులు వరికొయ్యలను కాల్చడం సరికాదన్నారు.

## ఆయిల్‌ఫాం సాగుతో అధిక లాభాలు : ఎడిఎ

**చిన్నకోడూరు, నవంబరు 22, ప్రభాతవార్త:** ఆయిల్‌ఫాం పంట సాగుతో అధిక లాభాలు వస్తాయని ఎడిఎ పద్మ అన్నారు. మండల పరిధిలోని ఇబ్రహీంనగర్‌లో ఆయిల్‌ఫాం పంటసాగుపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయిల్‌ఫాం పంట సాగుతో లాభాలు దీర్ఘకాలికంగా పొందవచ్చునని తెలిపారు. 3 ఏళ్లు కష్టపడితే 25 నుంచి 30 ఏళ్లవరకు ఆదాయం వస్తుందన్నారు. ఆయిల్‌ఫాం పంటను చీడపీడలు చాలా తక్కువగా ఆశిస్తాయని ప్రకృతి వైపరాత్యాలకు తట్టుకుంటుందన్నారు. ఆయిల్ ఫాం పంటను సాగు చేయడానికి రైతులు ముందుకు రావాలన్నారు. రైతులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. ఉద్యాన అధికారి బాలాజీ తదితరులు మాట్లాడారు. సదస్సులో వ్యవసాయ అధికారి జయంత్, ఎఈవోలు ప్రశాంత్, ఆయిల్‌ఫాం ఫీల్డ్ ఆఫీసర్ అర్చన, రైతులు పాల్గొన్నారు.

## మానత్వం చాటుకున్న పూర్వ విద్యార్థులు

**కోహెడ, నవంబరు 22, ప్రభాతవార్త :** అనారోగ్యంతో మృతి చెందిన పాఠశాల విద్యార్థి కుటుంబానికి పూర్వ విద్యార్థులు అండగా నిలిచారు. ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన సావనపెల్లి స్వామి కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న 2007-08 బ్యాచ్‌తోపాటు కోహెడ గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థులు వారి కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు రూ. 1లక్ష 40 వేల ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వం చాటుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కోహెడ గురుకుల పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులమంతా ఏకమై సంక్షేమ నిధి ఏర్పాటు చేసు కుంటున్నామని, పూర్వ విద్యార్థులకు ఎలాంటి సమస్య వచ్చినా సంక్షేమ నిధినుండి ఆర్థిక సహాయాన్ని అందిస్తూ కుటుంబాలకు భరోసాగా నిలుస్తా మన్నారు.

## విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాలి



మాట్లాడుతున్న ఎస్ఐ విజయ్ భాస్కర్

**అక్కన్నపేట, నవంబరు 22, ప్రభాతవార్త :** విద్యార్థులు చట్టాలపై అవగాహన ఉండాలని ఎస్ఐ విజయ్‌భాస్కర్ అన్నారు. శుక్రవారం మండలంలోని రామవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు షీటీం సిబ్బందితో కలసి సైబర్‌నేరాలు, నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ నేటి యువత మత్తుకు అలవాటు పడి వారి జీవితాలు పాడు చేసుకుంటున్నారన్నారు. సమాజంలో జరుగుతున్న కొన్ని అవాంఛనీయ సంఘటనలు వివరిస్తూ వారికి విధించే శిక్షలు తెలియజేశారు. మహిళలు, బాలికలు అభద్రతా భావానికి లోనవవద్దని, ఎలాంటి సమస్య వచ్చినా ఎదిరించి నిలుచోవాలన్నారు. ఎవరైనా ఇబ్బందులు కలిగిస్తే వెంటనే 100,8712667434 ఎమర్జెన్సీ నంబర్‌లకు సంప్రదించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శైలజ,ఏఎస్ఐ రాంమూర్తి, షీటీమ్ బృందం సదయ్య, ప్రశాంతి, కృష్ణ,శి వకుమార్ పాల్గొన్నారు.

## బాక్సింగ్ క్రీడాకారులకు ఆర్థిక సహాయం

**కొండపాక, నవంబర్ 22, ప్రభాతవార్త :** రాష్ట్ర స్థాయి బాక్సింగ్ క్రీడా పోటీలకు కుకునూరుపల్లి ఉన్నత పాఠశాల నుండి వెళ్తున్న అరుగురు విద్యార్థులకు ఖర్చుల నిమిత్తం కుకునూరుపల్లి తహసీల్దార్ మల్లికార్జున్‌రెడ్డి ఆర్థిక సహాయం అందించారు. మూడు రోజుల క్రితం కొండపాకలో నిర్వహించిన బాక్సింగ్ పోటీల్లో కుకునూరుపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 23 నుండి 25 వరకు హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్ర స్థాయి బాక్సింగ్ క్రీడ పోటీల్లో పాల్గొనడానికి వెళ్తున్న విద్యార్థులకు శుక్రవారం అయన రూ॥ 3 వేలను ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయంగా అందిజేశారు. అనంతరం అయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి చేరుకోవాలని ఆయన అకాంక్షించారు. రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లుగానే జాతీయస్థాయికి చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు ప్రతభవంతులైతే కన్న తల్లిదండ్రులకు, ఉన్న ఊరికి, చదువుకున్న పాఠశాలకు మంచి పేరు వస్తుందన్నారు. బాక్సింగ్ క్రీడ మంచి అదరణ కలిగిన క్రీడ అన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సత్తయ్య, వ్యాయమ ఉపాధ్యాయులు క్యాతం రాజ్‌కుమార్, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.



క్రీడాకారులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న తహసీల్దార్

# ప్రాజెక్టుపై సిఎం విమర్శలు అర్ధరహితం

### -బిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి



మాట్లాడుతున్న ప్రతాప్‌రెడ్డి

**గజ్వేల్, నవంబరు 22 (ప్రభాతవార్త):**
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలు మతిభ్రమించి మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావుపై విమర్శలు చేస్తున్నారని బిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం గజ్వేల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కొండపోచమ్మసాగర్, మల్లన్నసాగర్ ప్రాజెక్టుల ద్వారా లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తూ హైదరాబాద్ ప్రజల దాహార్తి తీరుస్తున్న ప్రాజెక్టులపై విమర్శలు చేయడం సరైందికాదన్నారు. కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టు కాలువను కెసిఆర్ ఫాంహౌజ్ కోసమే నిర్మాణం చేశారనడం విడ్డూరంగా ఉందన్నారు. చేతగాని అబద్దపు అసమర్ధపు మాటలు మానుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, మంత్రి పొంగులేటికి హెచ్చరించారు. కొండపోచమ్మ, మల్లన్న సాగర్ ప్రాజెక్టుల నిర్మాణం రాష్ట్ర ప్రజల కోసమేనని, తన వ్యక్తిగతంగా కాదని హెచ్చరించారు. కెసిఆర్ పేరు చెప్పుకోకపోతే బతికే పరిస్థితిలో రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం లేదని, ఆరు గ్యారంటీలను మరిచి ఎప్పుడు కెసిఆర్ జపం చేయడం మంచిపద్దతి కాదన్నారు. మాజీ మంత్రి హరీష్‌రావు భూములు కబ్జాచేశారని ఆరోపించడం కాదు దమ్ముంటే నిరూపించాలని సవాల్‌విసిరారు. ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు గడిచినా ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని మండిపడ్డారు. ప్రజలను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధిచెప్పే రోజులు దగ్గరపడ్డాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, వైస్ చైర్మన్ జకియొద్దీన్, మండల పార్టీ అధ్యక్షుడు బెండె మధు, పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, కౌన్సిలర్లు ఉప్పల మెట్టయ్య, తలకొక్కుల దుర్గాప్రసాద్, అల్వాల బాలేష్, శీర్ల శ్యామల మల్లేశం, సీనియర్ నాయకులు నర్సింగరావు, ఆర్‌కె.శ్రీను, శ్రీనివాస్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, కటికె శ్రీను, ఖాసీం, ఉమర్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

### పట్టించుకోని అధికారులు..మండిపడిన బిజెపి నాయకులు

**బెజ్జంకి, నవంబరు 22, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మోయతుమ్మెద వాగు నుంచి ట్రాక్టర్ల సహాయంతో అక్రమంగా ఇసుకను తరలిస్తూ కొన్ని పదుల సంఖ్యల్లో నిల్వ చేసి రాత్రి పగలు తేడా లేకుండా లారీల్లో పట్టణాలకు తరలించి అధిక ధరలకు అమ్ముకుని ఇసుక అక్రమ రవాణాదారులు సొమ్ముచేసుకుంటున్నారు. సంబంధితశాఖ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారిస్తున్నారని బిజెపి పార్టీ కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దేవక్కపల్లి గ్రామంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీని పట్టుకొని స్థానిక పోలీసులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ దందాలకు బెజ్జంకి మండలం పెట్టింది పేరుగా మారిందన్నారు. రాత్రి పగలు తేడా లేకుండా అక్రమంగా మట్టి, ఇసుక రవాణా జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. సామాన్యులకు ఇసుక అవసరం ఉంటే అధికారుల చుట్టూ తిరుగాల్సి వస్తుందని తెలిపారు. అక్రమ రవాణా దారులకు అనుమతులు ఎక్కడినుండి వస్తున్నాయని ప్రశ్నించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని లేనియెడల జిల్లాస్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు.



అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీని పోలీసులకు అప్పగిస్తున్న దృశ్యం

Main-IV(MDK)-NOV 22:Main-IV(MDK)-NOV 22.qxd 11/22/2024 8:16 PM Page 1



## విద్యార్థులకు హాల్ టికెట్‌ల పంపిణీ




స్కాలర్‌షిప్ పరీక్షల హాల్ టికెట్లను విద్యార్థులకు అందజేస్తున్న దృశ్యం

**సిర్గాపూర్, నవంబరు 22, ప్రభాతవార్త:** ఈ నెల 24వ తారీఖున నిర్వహించబోయే నేషనల్ మెరిట్ కం మీన్స్ స్కాలర్ షిప్ (ఎన్ఎంఎంఎస్) పరీక్షలకు హాజరయ్యేందుకు శుక్రవారం మండల కేంద్రమైన సిర్గాపూర్ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులకు అందచేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి నాగారం శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాల నుంచి 23 మంది బాలికలు, 12 మంది బాలురు నేషనల్ మెరిట్ కం మీన్స్ స్కాలర్‌షిప్ పరీక్షలకు హాజరువుతున్నట్లు పేర్కొన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని, విద్యార్థులకు ఆన్‌లైన్‌లో హాల్ టికెట్‌లను డౌన్‌లోడ్ చేసి విద్యార్థులకు అందచేయడం జరిగిందన్నారు. పరీక్ష రాసే తీరును, ఓఎంఆర్‌ను నింపే తీరుపై విద్యార్థులకు అవగాహన కల్పించామన్నారు. గత కొన్నిరోజులుగా విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధం అయ్యేందుకు తగు తర్ఫీదు ఇచ్చారని ఎంఈఓ శ్రీనివాస్ వివరించారు. విద్యార్థులకు హాల్ టికెట్లు అందించి, వారిని శ్రీనివాస్ అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు యం లక్ష్మణ్, పిడి కె.సంతోష్‌కుమార్, ఉపాధ్యాయులు యం.మహేందర్, యం.శివకుమార్, కె.వెంకట్‌రావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వారంలో డేటా ఎంట్రీ పూర్తి

**కంది, నవంబరు 22, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే వివరాలను వారంరోజుల్లో ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేస్తామని ఎంపిడిఓ శ్రీనివాస్ తెలిపారు. మండల కేంద్రమైన కందిలోని ఎపిడి కార్యాలయంలో ఏర్పాటు చేసిన 25 కంప్యూటర్‌లలో ఆన్‌లైన్ డేటా ఎంట్రీకి తగు సిబ్బందిని నియమించుకున్నట్లు, వారం రోజుల్లో ఎంట్రీ పూర్తవుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపిఓ మహేందర్‌రెడ్డి, పర్యవేక్షకులు వేణోగోపాల్ తదితరులు ఉన్నారు.

## మనూర్‌లో ఘనంగా దర్గా ఉత్సవాలు



మనూర్‌లో దర్గా జాతర ఉత్సవాలను ప్రారంభిస్తున్న దృశ్యం

**మనూర్, నవంబరు 22, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మనూర్‌లో హజరత్ సయ్యద్ షాదుల్లా హుసేన్ దర్గా ఉర్సు ఉత్సవాలను శుక్రవారం ఘనంగా ప్రారంచారు. దర్గాకు దట్టిని కప్పి ప్రత్యేక ప్రార్థనలు చేసి ఉర్సు ఉత్సవాలను జరిపారు. మనూర్ గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని దర్గాను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఉత్సవాలను పురస్కరించుకుని దర్గాలో దీపారాధన, ఖవాలి మొదలైన కార్యక్రమాలను నిర్వహించారు. దర్గాకు చేరుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు.

## ఒకే కుటుంబంలో ముగ్గురికి ఉద్యోగాలు

**నిజాంపేట్, నవంబరు 22, ప్రభాతవార్త:** ఇంట్లో ఒకరికి ఉద్యోగం వస్తే గొప్ప...ఇద్దరికి వస్తే అదో చర్చ... ఆదే ముగ్గురు ఉద్యోగాలు సాధిస్తే చరిత్ర అని చెప్పడం అతిశయోక్తి కాదు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... మండల పరిధిలోని బాచేపల్లి కొత్తకుంట తండాకు చెందిన దేవసోత్ దేవిజ్యా నాయక్, వాలీబాయి దంపతుల ఇద్దరు కుమారులు విఠల్, వెంకటేష్‌తో పాటు దేవిజ్యా నాయక్ తమ్ముడు చంద్యా నాయక్ కుమారుడు హర్షవర్ధన్‌లు సివిల్ కానిస్టేబుల్స్‌గా ఎంపికై శిక్షణ పూర్తి చేసుకుని శుక్రవారం పాసింగ్ అవుట్ పెరేడ్‌లో పాల్గొన్నారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి శిక్షణ పూర్తి చేసుకుని నల్గొండలో శుక్రవారం జరిగిన పాసింగ్ అవుట్ పరేడ్‌లో పాల్గొనడం పట్ల తండావాసులు ఆనందం వ్యక్తంచేస్తూ ముగ్గురిని అభినందనలు తెలిపి, ఆశీర్వదించారు.

## ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం తగదు



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న పిడి శ్రీనివాస్‌రావు

**పాపన్నపేట, నవంబరు 22, ప్రభాతవార్త:** ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని డిఆర్‌డి పిడి శ్రీనివాస్‌రావు హెచ్చరించారు. శుక్రవారం మండల పరిధిలోని అర్కెల, నార్సింగి గ్రామాల్లో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాలను శ్రీనివాస్‌రావు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రం నిర్వాహకులకు శ్రీనివాస్‌రావు పలుసూచనలు చేశారు. నిబంధనలకు అనుగుణంగా తేమశాతం మించకుండా రైతులు తగుచర్యలు తీసుకోవాలని రైతులకు సూచించారు. క్రమపద్ధతి ప్రకారం ధాన్యం తూకాలు చేయాలన్నారు. లారీలు వెంటవెంటనే లోడ్ అయ్యేలా, సమాయాత్తం చేయాలని సూచించారు. లారీలు ఆలస్యం అయితే తమ దృష్టికి తేవాలని నిర్వాహకులకు సూచించారు. కేంద్రాల్లోని పుస్తకాలను తనిఖీ చేశారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## ప్రత్యేక ఓటరు నమోదు

**చౌటకూరు, నవంబరు 22, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఈ నెల 23, 24వ తేదీలలో రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు బూత్ లెవల్ అధికారులు అందుబాటులో ఉంటారని, 1 జనవరి 2025 వరకు 18 సంవత్సరాలు నిండుతున్న వారు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవచ్చన్నారు. అర్హత కల్గిన వారు ఫారం నంబర్ 8లో ధరఖాస్తులు చేసుకోవాలని, పేర్ల తొలగింపుకు ఫారం నంబర్7లో ధరఖాస్తులు చేసుకోవాలి తహసీల్దార్ మండల ప్రజలకు సూచించారు.

## సేవ చేసే మనస్సు ఉండడం సంతోషకరం

**హుస్నాబాద్ టౌన్, నవంబరు 22, ప్రభాతవార్త:** సమాజానికి సేవచేసే అవ కాశం అందరికీ రాదని, అలాంటి మనస్సు ఉన్నవారు ఈ ప్రాంతంలో ఉండడం సంతోషకరంగా ఉందని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆరెపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఉన్న విద్యార్థులకు సమాజ సేవకురాలు, రిటైర్డ్ టీచర్ మురికి సంధ్యావళి షూస్ పంపిణీ చేయగా, కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వం సౌకర్యాలు కల్పిస్తున్నా పేద,మధ్య తరగతి విద్యార్థులు ఆర్థిక పరిస్థితుల వల్ల ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి షూస్ పంపిణీ చేసిన సంధ్యావళిని అభినందించారు.

# తరుగు పేరుతో దగా చేస్తున్న మిల్లర్లు

## మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని రోడ్డెక్కిన రైతులు

**అల్లాదుర్గం, నవంబరు 22, ప్రభాతవార్త:** వరి కొనుగోలు కేంద్రాల వద్ద రైస్‌మిల్లర్లు తరుగు పేరుతో రైతులను దగా చేస్తున్నారని ఆందోళన చెందిన రైతులు రోడ్డెక్కి ఆందోళనకు పూనుకున్నారు. రైసుమిల్లర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మండల పరిధిలోని రాంపూర్ వద్ద 161 జాతీయ రహదారిపై రైతులు రాస్తారోకో నిర్వహించారు. రాంపూర్ రైస్ మిల్లు శ్రీ ఉమావెంకటేశ్వర యాజమాన్యం అడ్డగోలుగా బస్తాకు మూడుకిలోలు తరుగు తీస్తూ రైతులను నిలువునా దోపిడీకి గురి చేస్తున్నారని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బస్తాకు 5కిలోలు తరుగు తీస్తున్నా ఏ అధికారి సైతం స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని, రైసుమిల్లు యాజమాన్యంతో అధికారులు కుమ్మక్కయ్యారా అని అనుమానాలు వ్యక్తం చేశారు. జాతీయ రహదారిపై అన్నదాతలు ఆందోళనకు దిగడంతో ఎక్కడి వాహనాలు అక్కడే ఆగిపోయి రోడ్డు జామ్ అయింది. రైసుమిల్లర్ యాజమాన్యానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. తరుగు పేరుతో రైతులను దోపిడీ చేసిన రైసుమిల్లు యాజమాన్యంపై, అందుకు వత్తాసు పలుకుతున్న అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని, ఇక నుంచి తరుగు తీయకుండా మిల్లర్లను ఆదేశించాలని జిల్లా కలెక్టర్‌కు వినతి చేశారు. ఈ సమస్య పట్ల జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి సమస్య పునరావృతం కాకుండా చూడాలని, లేకుంటే మరోమారు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగాల్సి వస్తుందని రైతులు తీవ్రంగా హెచ్చరించారు.



సీతానగర్ 161 జాతీయ రహదారిపై రాస్తా రోకో చేస్తున్న రైతులు

## విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

**-ఆర్డీఓ అశోక చక్రవర్తి**



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ అశోక చక్రవర్తి

**నారాయణఖేడ్, నవంబరు 22, ప్రభాతవార్త:** విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని నారాయణఖేడ్ ఆర్డీఓ అశోక చక్రవర్తి అన్నారు. శుక్రవారం నారాయణఖేడ్ ఆర్డీఓ కార్యాలయంలో నారాయణఖేడ్ మండల పరిధిలోని బిఎల్‌ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ ఈనెల 23న శనివారం 24 ఆదివారాల్లో నిర్వహించే ఓటరు దినోత్సవం కార్యక్రమంలో భాగంగా బిఎల్‌ఓలు సరైన సమాయనికి కార్యాలయంలో అందుబాటులో ఉండాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు గురించి తెలియజేయాలని అన్నారు. కాగా పూర్తి ఫారాలతో ఓటరు జాబితాల్లో తప్పులు దొర్లినచో సరిచేసుకోవాలని సూచించారు. నియోజకవర్గంలోని ప్రజలు ప్రభుత్వం కల్పించిన ఓటరు దినోత్సవ అవగాహన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, బిఎల్‌ఓ తదితరులు ఉన్నారు.

### ఆకస్మికంగా గోదాం తనిఖీ: ఆర్డీఓ అశోక చక్రవర్తి..

**నారాయణఖేడ్, నవంబరు 22 ప్రభాతవార్త:** నారాయణఖేడ్ మండలం జూకల్ శివారులో గల ఎం.ఎల్ఎస్ గోదాం పాయింట్‌ను నారాయణఖేడ్ ఆర్డీఓ అశోక చక్రవర్తి ఆకస్మికంగా తనిఖీ చేశారు. శుక్రవారం ఎంఎల్ఎస్ పాయింట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం కార్యాలయంలో గల రికార్డులను తనిఖీ చేసి సిబ్బందికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలోని ఆయా గ్రామాలకు రేషన్ బియ్యం ఏ విధంగా సరఫరా అవుతున్నాయో బియ్యం గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఆర్డీఓ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఆటోను తగలబెట్టిన దుండగులు



ఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

**గుమ్మడిదల, నవంబరు 22 ప్రభాతవార్త:** గుమ్మడిదల మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో లక్ష్మాపురం నరసింహులు ఇంటి ముందు నిలిపిన ఆటోను తెల్లవారే సరికి గుర్తు తెలియని దుండగులు ఎవరో తగలబెట్టినట్లు ఆయన గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. రోజు వారీగా ఆటో నడుపుతూ జీవనోపాధి పొందుతున్న తమకు ఇలా జరగడం పట్ల నరసింహులు ఆవేదన వ్యక్తం చేశారు. విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు. పోలీసు సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.

## సిఎం సహాయనిధి పేదలకు వరం

**కొమురవెల్లి, నవంబరు 22, ప్రభాతవార్త:** సిఎం సహాయనిధి పేదలకు వరంలాంటిందని బిఆర్ఎస్ నాయకులు ఏర్పుల మహేష్ అన్నారు. మండల పరిధిలోని మర్రిముచ్చాల గ్రామానికి చెందిన చుంచు రాజుకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.12000లు, సురాయి వెంకటలక్ష్మికి రూ.10000 చొప్పున మంజూరు కాగా శుక్రవారం లబ్దిదారులకు అందించినట్లు మహేష్ తెలిపారు. చెక్కులను తమ ఖాతాలో జమ చేసుకోవాలన్నారు. సిఎం సహాయనిధి చెక్కులు మంజూరుకు సహకరించిన మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చదరపల్లి నర్సింగరావు, జంగలి నవీన్, చుంచు నర్సింహులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం పట్ల అవగాహన ఉండాలి

**-గుమ్మడిదల మండల ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి మధుకర్**



ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**గుమ్మడిదల, నవంబరు 22, ప్రభాతవార్త:** గుమ్మడిదల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ప్రపంచ ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన ఏ విధంగా ఉండాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మధుకర్ తెలిపారు. గ్రామంలోని ప్రజలకు ఆరోగ్యం పట్ల వైద్యాధికారులు, ఇతర వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మధుకర్ మాట్లాడుతూ ప్రజలకు సంక్రమించే వ్యాధుల పట్ల పూర్తి అవగాహన కల్పించారు. బాక్టీరియా, వైరస్‌లు, శిలీంధ్రాలు పరాన్నజీవులు ఇకపై యాంటీ మైక్రోబయల్ ఏజెంట్‌లకు స్పందించనప్పుడు యాంటీ మైక్రోబయల్ రెసిస్టెన్స్ (ఏఎంఆర్) ఏర్పడుతుందన్నారు. ఔషధ నిరోధకత ఫలితంగా యాంటీ బయాటిక్స్ ఇతర యాంటీ మైక్రోబయాల్ ఏజెంట్లు అసమర్థంగా మారతాయని, అంటు వ్యాధులకు చికిత్స చేయడం కష్టంగా లేదా అసాధ్యంగా మారుతుందన్నారు. వ్యాధి వ్యాప్తి, తీవ్రమైన అనారోగ్యం మరణాల ప్రమాదాన్ని పెంచుతుందని, యాంటీ మైక్రోబయల్ రెసిస్టెన్స్ ప్రపంచ ఆరోగ్య సామాజిక ఆర్థిక సంక్షోభం అన్నారు. ఇది మానవ, జంతువుల ఆరోగ్యం, ఆహార ఉత్పత్తి, పర్యావరణంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుందని, డ్రగ్ రెసిస్టెంట్ పాథోజెన్స్ ప్రతి ఒక్కరికీ ప్రతిచోటా ముప్పు కలిగిస్తాయన్నారు. కావున ప్రతి ఒక్కరూ విధిగా మండల వైద్య సిబ్బంది వచ్చినప్పుడు ఆరోగ్య పరమైన ఏ సమస్య ఉన్నా కచ్చితమైన పూర్తి వివరాలు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్‌వో శ్రీనివాస రావు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం

**-మాసాయిపేట మండల విద్యాధికారి లీలావతి**



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న మండల విద్యాధికారి లీలావతి

**వెల్దుర్తి, నవంబరు 22 ప్రభాతవార్త:** విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం ద్వారా వారిలో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని మాసాయిపేట మండల విద్యాధికారిలీలావతి అన్నారు. శుక్రవారం మెదక్ జిల్లా పాఠశాల క్రీడాసమాఖ్య ఆధ్వర్యంలో మండల కేంద్రమైన మాసాయిపేటలోని ఉన్నత పాఠశాలలో ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్‌జీఎఫ్ అండర్-17 బాలబాలికల సాఫ్ట్‌బాల్ జిల్లా జట్టు ఎంపిక ప్రక్రియకు ముఖ్యఅతిథిగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని ఎంపిక ప్రక్రియను ప్రారంభించారు. ఈ ఎంపికలో ఉమ్మడి మెదక్ జిల్లా నుండి సుమారు 40 మంది బాలికలు, 50 మంది బాలురు పాల్గొన్నారు. ఇందులో ప్రతిభ కనబరిచిన 16మంది బాలికలను, 16మంది బాలురను తుది జట్టుకి ఎంపిక చేశారు. ఎంపిక చేసిన జట్టు వచ్చే నెలలో నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో జరిగే 68వ రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ సాఫ్ట్ బాల్ పోటీలలో పాల్గొంటారని జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి రమేష్ తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ధర్మపురి, సీనియర్ ఉపాధ్యాయులు రంగా రెడ్డి, హరి రంజన్ శర్మ, వివిధ పాఠశాలల నుండి విచ్చేసిన వ్యాయామ ఉపాధ్యాయులు, కోచ్‌లు పాల్గొన్నారు.

# ఆక్టోగోనల్ పోల్స్ ఏర్పాటుకు కార్పొరేటర్ భూమిపూజ



ఆక్టోగోనల్ పోల్స్ ఏర్పాటుకు భూమిపూజ చేస్తున్న కార్పొరేటర్ పుష్పనగేష్

**రామచంద్రాపురం, నవంబరు 22, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్ బస్సు రూట్‌లో 17లక్షల రూపాయలతో ఆక్టోగోనల్ పోల్స్‌ల ఏర్పాటుకు శుక్రవారం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ భూమి పూజలు చేసి పనుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పుష్పనగేష్ మాట్లాడుతూ బస్సు రూట్‌లో సిసి రోడ్డు నిర్మాణానికి 1కోటి రూపాయలు మంజూరు అయినట్లు, త్వరలోనే 10 మీటర్ల విస్తరణతో రోడ్డు నిర్మిస్తామని, రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్‌లను పక్కకు తొలగించాలని విద్యుత్‌శాఖ అధికారులకు ఆదేశించినట్లు పేర్కొన్నారు.

### పనులను పరిశీలించిన కార్పొరేటర్...

రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్ వద్ద బాలవిహార్ పార్క్‌లో 50 లక్షల రూపాయలతో కొనసాగుతున్న పార్క్ సుందరీకరణ పనులు కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ అధికారులతో కలిసి పరిశీలించారు. పార్క్‌లో నూతనంగా నిర్మించిన వాకింగ్ ట్రాక్ పూర్తయిందని, గజిబో (యోగా చేసే స్థలం) పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయన్నారు. ఓపెన్ జిమ్, ప్లే ఆపరేటర్స్, గేట్, పార్క్, కమాన్, వాల్ పెయింటింగ్, బట్టర్‌ప్లై లైలింగ్, చైర్స్, గాంధీ విగ్రహానికి సుందరీకరణ తదితర పనులు కొనసా గుతున్నాయన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఏఈ ప్రభు, మావీన్ గౌడ్, పీటర్ ఐలాపూర్ ఐలేష్, ఎల్వర్తి మల్లేష్, మహమ్మద్ బబీబ్, కావలి నగేష్, కావలి శ్రీరాములు, సిఎం మల్లేష్, బైకన్ నవీన్ యాదవ్, బాలయ్య, మోహన్, మహేష్, ఖాజా, శివ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవిశ్వపాలిని మందిరంలో వార్షికోత్సవాలు

**నిజాంపేట్, నవంబరు 22, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బల్కం చెల్కం తండా పరిధిలోని శ్రీ విశ్వపాలిని జ్వాలాముఖి శ్రీసేవాలాల్ మహారాజ్ మందిరంలో శుక్రవారం 12వ వార్షికోత్సవ ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన కుంభమేళాలో బ్రహ్మశ్రీ చంద్రమౌళీశ్వర శర్మ పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహారాజ్ మాట్లాడుతూ కుంభమేళాలో పాల్గొనడం వారి పూర్వజన్మ సుకృతమని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖశాంతులతో ఉంటారన్నారు. ఆలయ ధర్మకర్త మండలి బూడ్ లలితా కిషన్ మాట్లాడుతూ 1008 కుండలలో మామిడాకులు, ఆవు పేడపై కంకణం కట్టి కుంకుమ పసుపు వేసి అమ్మవారి విగ్రహానికి భక్తులు స్నానం చేయించారు. అమ్మవారి అభిషేకం పూర్తయ్యాక పట్టు వస్త్రాలు, రంగు రంగు పూలతో అలంకరణ చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించామన్నారు.

### నేడు పార్వతీపరమేశ్వరుల కళ్యాణోత్సవం...

మందిర 12 వార్షికోత్సవంలో భాగంగా ఈ నెల 23న ఆలయ ఆవరణలో పార్వతీపరమేశ్వరుల కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త పేర్కొన్నారు. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి కుంకుమార్చన, బోనాల ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహిస్తామని ధర్మకర్త మండలి బూడ్ లలితా కిషన్ పేర్కొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పార్వతీపరమేశ్వరుల కృపకు పాత్రులు కావాలని సూచించారు.

## ప్రజాసంక్షేమంలో రాష్ట్ర ప్రభుత్వం ముందంజ



అల్లాదుర్గంలో ప్రజాపాలన విజయోత్సవ సంబరాల్లో కళాకారుల ప్రదర్శన

**అల్లాదుర్గం, నవంబరు 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమపథకాలను అందించడంలో రాష్ట్రప్రభుత్వం ముందంజలో ఉందని ఇంచార్జి ఎంపిడిఓ శంకర్ అన్నారు. శుక్రవారం రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వ ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవ సంబరాలను మండల కేంద్రమైన అల్లాదుర్గంతో పాటు మండల పరిధిలోని అప్పాజీపల్లి, ముప్పారం గ్రామాల్లో సారధి కళాకారుల బృందం ఎల్లా సిద్ధులు, శేఖర్, అన రామారావు, బిట్ల ఎల్లయ్య, టేక్మాల్ విజయలక్ష్మి, కమ్మరి నరసయ్యలు ఆటపాటలతో ధూం ధాంగా ప్రదర్శనలు చేశారు. జిల్లా కలెక్టర్, జిల్లా సమాచార పౌర సంబంధాలశాఖ అధికారుల ఆదేశాల మేరకు ప్రజాపాలన విజయోత్సవాలు కళాయాత్రపై గ్రామాల్లో 6 గ్యారంటీలపై, సక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై కళా ప్రదర్శనలు చేశారని ఇంచార్జి ఎంపిడిఓ శంకర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద మధ్యతరగతి ప్రజలకు పలు రకాల పథకాలను అమలు చేస్తోందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడిపై గ్యాస్ సిలెండర్, రైతుల రెండులక్షల పంట రుణాల మాఫీ, 200 యూనిట్ల ఉచిత కరెంటు సరఫరా చేస్తోందని గుర్తు చేశారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు ప్రభాకర్, కిరణ్ కుమార్, గణేష్, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సంబరాలకు ప్రజలు నవ్వుకుంటున్నారు

**-బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి**

**గుమ్మడిదల, నవంబరు 22, ప్రభాతవార్త:** కాంగ్రెస్ సంబరాలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. శుక్రవారం గుమ్మడిదల మండల కేంద్రంలోని సీజీఆర్ ట్రస్టు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి కావస్తున్నా పూర్తి స్థాయిలో అమలు చేయలేదని అన్నారు. రైతు రుణమాఫీ, రైతుబంధు, రైతుభీమా, మహాలక్ష్మి, కళ్యాణలక్ష్మీ తులం బంగారం, ఇందిరమ్మ ఇండ్లు.. ఇలా చెప్పుకుంటూ పోతే ఏ ఒక్క హామీని అమలు చేయలేకపోయారని విమర్శించారు. అయినప్పటికీ విజయోత్సవ సంబరాలను నిర్వహించుకోవడం కాంగ్రెస్ పార్టీకే సిగ్గుచేటని విమర్శించారు. సంబరాల్లో ఉన్న చిత్తశుద్ధి హామీలను అమలు చేయడంలో లేదని అన్నారు. ఇప్పటికైనా ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ముందు ఇచ్చిన హామీలను అమలు చేసి, తరువాత విజయోత్సవ సంబరాలను జరపుకోవాలని డిమాండ్ చేశారు.

## సమగ్ర సర్వే 99 శాతం పూర్తి

**-ఎంపిడివో ఉమాదేవి**



సమగ్ర కుటుంబ సర్వేలో వివరాలు నమోదు చేసుకుంటున్న ఎన్యుమరేటర్

**వెల్దుర్తి, నవంబర్ 22 ప్రభాతవార్త:** వెల్దుర్తి ఉమ్మడి మండలంలో సమగ్ర కుటుంబ సర్వే 99 శాతం పూర్తి అయిందని ఎంపిడివో ఉమాదేవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తాళాలు వేసిన ఇండ్లు తప్ప సర్వే పూర్తి అయినట్లు తెలిపారు. ఇంకా సర్వేలో వివరాలు నమోదు చేసుకోని వారు నమోదు చేసుకోవాలని కోరారు.

## ఎల్‌ఓసి పత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే



ఎల్‌ఓసి పత్రాన్ని బాధితులకు అందజేస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి తదితరులు

**నర్సాపూర్ నవంబరు 22, ప్రభాతవార్త:** నర్సాపూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం 2లక్షల ఎల్ఓసీ పత్రాన్ని ఎమ్మెల్యే సునీతారెడ్డి చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. ఈ మేరకు నర్సాపూర్ మండలం మూసాపేట గ్రామానికి చెందిన దుర్గప్పగారి మల్లమ్మ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని పంజాగుట్ట ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు, ఇందుకుగాను అపరేషన్ నిమిత్తం 2 లక్షల రూపాయల అవసరం కాగా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 2 లక్షలు మంజూరుకు అనుమతి రాగా ఎల్ఓసీ పత్రాన్ని ఎమ్మెల్యే సునీతారెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యం గౌడ్, ఆగమయ్య, మూసాపేట మాజీ సర్పంచ్ రవికుమార్ మాజీ సర్పంచ్ కిష్టాగౌడ్, యువనాయకులు మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.